Regd: No. H 634 | Andhra Janatha | Hyderabad | 4 పేజీలు: 7 నయా పైసలు

7 ప్లాట్ల గొప్ప వేలం అమ్మకం

హెచ్. ఎమ్. సి. వారి అనుమతిని పొంది, ఖైరతాబాద్‌లో తుష్లాయి మెంటు ఆఫీసువద్ద రాయ్ మురళీధర్ బహదూర్ బంగళాకు ఆనుకొని మెయిన్ రోడ్డుపైన ఈ ప్లాట్లు ఉన్నవి. సచివాలయం. కాలేజీలకు చాలా దగ్గర. ఈ ప్లాట్లు 11-1-1959 ఆదివారంనాడు ఉదయం 10 గంటలకు విడివిడిగా వేలం వేయబడును. సవివర కరపత్రాలు మాదగ్గర లభించగలవు.

వలి బ్రదర్స్, ఆక్షనర్

మొజంజాహి మార్కెట్ వద్ద, హైదరాబాద్.

(Khan & Sons)

ఆంధ్రజనత

2000వ సంచిక

సంపాదకుడు: కె. యన్. సుబ్రహ్మణ్యం

తెనుగు భాషలో అపూర్వ ప్రచురణము

పూజా పునస్కారాలకు, కథా కాలక్షేపాలకు ముచ్చటగా చదివింపులకు

శ్రీమదాంధ్ర భాగవతము

(బమ్మెర పోతనామాత్య ప్రణీతము)

రంగు రంగుల బోలెడు చిత్రములతో, తప్పులులేని చక్కని ప్రతి అని అందరూ అంటున్నారు.

ఒక్కే సంపుటము రు. 12-0-0, రెండు సంపుటములు రు. 15-0-0

రాయలు అండ్ కో, కడప, మద్రాసు-1

సంపుటి 4 | హైదరాబాద్, శుక్రవారం 9-1-1959 | సంచిక 187

ప్రభుత్వరంగం హక్కును ప్రశ్నించటం ప్రమాదకరం

ప్రైవేట్ రంగానికి ప్రధాని నెహ్రూ హెచ్చరిక

:o:

ప్రణాళికా తీర్మానంపై చర్చ సందర్భంలో విమర్శకులకు సమాధానం

అభ్యంకర్ నగర్, జనవరి 8

దేశాభివృద్ధికి ప్రైవేట్, ప్రభుత్వ రంగాలు రెండూ కృషి చేయటం అవసరమేనని, ప్రైవేట్ రంగం విస్తరింపబడటానికి ఎంతైనా అవకాశం ఉన్నదని, కాకపోతే అది ప్రభుత్వ రంగానికి ఉన్న హక్కును ప్రక్కకు త్రోయటంగాని, ఆ హక్కును సవాలుచేయటం గాని పనికిరాదని ప్రధాని నెహ్రూ నేడిక్కడ ఉద్ఘాటించారు.

అఖిల భారత జాతీయ కాంగ్రెస్ 64వ సమావేశం విషయ నిర్ణయ సభలో ప్రసంగిస్తూ "మనం పూనుకున్న వ్యవస్థాపనా కార్యక్రమం పై ఒక మహత్తరమైన శక్తితో పురోగమించే ఆశయానికి ప్రభుత్వ రంగం ప్రాతినిధ్యం వహిస్తున్నదని నేను భావిస్తున్నాను." అని ప్రధాని నెహ్రూ వెల్లడి చేశారు.

ప్లానింగ్‌కు సంబంధించిన తీర్మానం చర్చింపబడుతూ ఉండగా శ్రీ నెహ్రూ [illegible] సమావేశానికి, ప్రైవేట్ రంగానికి ఉచిత స్థానం ఉన్నదని, కాని ప్రభుత్వ రంగానికి ఉన్న హక్కును ప్రక్కకు తోయాలని గాని, ఆ హక్కును సవాల్ చేయాలని గాని ప్రయత్నం చేసినప్పుడే అది విమర్శ పాలౌతున్నదని అన్నారు.

దేశాభివృద్ధి పథకాలలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలు వహించ వలసిన పాత్రనుగురించి ప్రధానినెహ్రూ చాలా సేపు ప్రసంగించారు.

ప్రధానినెహ్రూ మొత్తంమీద 50 నిమిషాలసేపు ప్రసంగించారు. తీర్మానానికి వ్యతిరేకంగా చేయబడిన విమర్శలలో ప్రతివిషయానికి వారు సమాధానమిచ్చారు. ప్రసంగాలు చేసినవారు చాలామంది అసలుతీర్మానాన్ని అర్థం చేసుకున్నారా లేదా అన్న సందేహం కలుగుతుందనికూడా ఆయన అన్నారు. వారు ప్రతిపాదించిన సవరణలు కొన్ని అతిచవుకబారుగాఉన్నాయని విమర్శించారు.

ఆహారధాన్యాల టోకు వ్యాపారాన్ని సాగించటానికి సంబంధించిన ప్రభుత్వ నిర్ణయాన్ని విమర్శించిన వాణిజ్యమండలి మాజీఅధ్యక్షుడు శ్రీ బాబూభాయ్ మిసాయ్ ప్రసంగాన్ని ప్రధానినెహ్రూ అతినిశితంగా విమర్శించారు. శ్రీ మిసాయ్ ప్రసంగం ప్లానింగ్ విషయంలో కాంగ్రెస్ ఇంతకు పూర్వం ఎప్పుడో అమలుజరిపిన విధానంతో ఆయన ఏకీభవించక పోవటాన్ని సూచిస్తున్నదని అన్నారు.

ఏదేమైనా, ఆహారధాన్యాల టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం స్వాధీనపరచుకోవటం అతి ప్రముఖమైన విషయమని, అది జరిగితీరాలని, ఆ విషయంలో దేశం కున్న నిర్ణయాన్ని తుదిదాకా కొనసాగించితీరుతామని ప్రధాని అన్నారు.

"ప్రభుత్వ రంగం విస్తరింపబడటమే కాకుండా దాని ప్రాముఖ్యం కూడా అధికతరం కావాలి. ప్రభుత్వ రంగ అవిభక్తంగా అభివృద్ధి చెందనా, ప్రైవేట్ రంగం విస్తృతం కావటానికి ఎన్నో అవకాశాలు ఉండనే ఉన్నాయి. కాకపోతే అది ప్రభుత్వ రంగంలో జోక్యాన్ని కలిగించుకోరాదు; ప్రభుత్వ రంగం సాగిస్తున్న పనిని ప్రశ్నించటం కాని, ప్రభుత్వ విధానాన్ని సవాలు చేయటంకాని పనికిరాదు" అని కూడా ఆయన అన్నారు.

ప్రధాని నెహ్రూ తమ ప్రసంగాన్ని సాగిస్తూ ప్రజలు అనుభవిస్తున్న కష్టాలను శ్రీమతి కృపాలిని అమితమైన బాధతో విషాద పూరితంగా వర్ణించినదని, అతి ప్రముఖమైన ఆహార సమస్యను గురించి కూడా ఆమె మాట్లాడినదని, కాకపోతే ప్రస్తుత తీర్మానానికి, ఆమె ప్రసంగానికి ఏ విధమైన సంబంధం లేదని అన్నారు. దాని మీద శ్రీమతి కృపాలిని లేచి నుంచుని జీవన ప్రమాణం పెరగటానికి, ప్లానింగ్‌కు ఏమి సంబంధం లేనే లేదా అని ప్రశ్నించింది తన ప్రసంగం సందర్భోచితంగానే ఉన్నదని కూడా వక్కాణించింది.

ఆ వెంటనే ప్రధాని నెహ్రూ, ఆమె చెప్పిన విషయాలకు తీర్మానానికి ఎట్టి సంబంధం లేదనిపునరుదాటించారు

అనంతరం, శ్రీ నెహ్రూ, డాక్టర్ సన్యాల్ ప్రసంగాన్ని గురించి ప్రస్తావిస్తూ, ఆయన ప్రయోగించిన పదజాలం అద్భుతంగా ఉన్నదని, కాని అదంతా అర్థరహితమైనదని అన్నారు.

దానిమీద, డాక్టర్ సన్యాల్ లేచి, మాటలతో విషయాన్ని త్రోసివేయటం కాదు; నా ప్రతిపాదనను తీసుకుని ప్రత్యేకంగా వ్యాఖ్యానించటం బాగుంటుంది" అన్నారు.

దానికి సమాధానంగా, ప్రధాని నెహ్రూ, డాక్టర్ సన్యాల్‌ను సంతృప్తి పరచలేక పోవటం నా దురదృష్టం" అన్నారు.

లాంఛన ప్రాయంగా ఎ. ఐ. సి. సి. సమావేశాలు ప్రారంభం

అభ్యంకర్ నగర్, జనవరి 8

శ్రీ యు. ఎన్. ఢేబర్ అధ్యక్షతలో అఖిల భారత కాంగ్రెసు కమిటీ సమావేశాలు నేడు ఇక్కడ లాంఛన ప్రాయంగా ప్రారంభమైనవి.

సుమారు 20 వేల మంది కూర్చొనటానికి వీలుగా నిర్మింపబడిన ప్రత్యేక పందిరిలో ప్రతినిధులు, ఆహ్వానితులు సభ్యులు, దేశం నలుమూలల నుంచి వచ్చిన ప్రేక్షకులతో పెండాల్ నిండిపోయినది.

శుభదినంగుమంగా అలంకరించబడిన ఇదమధుల వేదికపై ప్రధాని నెహ్రూ, శ్రీ జి. బి. పంత్, శ్రీ వి. వి. గిరి, డాక్టర్ శ్రీ కృష్ణ మేహతా, డాక్టర్ కైలాసనాథ్ కట్జూ, శ్రీ వై. బి. ఛవాన్, శ్రీమతిఇందిరా గాంధీ మొదలగు నాయకులు కూర్చున్నారు. వెనకన ఆలోచనలో నిమగ్నుడై ఉన్న గాంధీ పటం వేలాడ దీయబడింది.

[illegible] 'వందేమాతరం' గానం చేయటంతో ప్రారంభమైంది.

1958 సంవత్సరపు కార్యదర్శి నివేదికను ఎ.ఐ.సి.సి. లాంఛన ప్రాయంగా ఆమోదించినది.

కార్యదర్శి శ్రీ వై. బి. ఛవాన్ సమర్పించిన ఆడిట్ నివేదిక కూడా ఆమోదించబడినది.

తర్వాత సమావేశం విషయ నిర్ణయ సభగా మారినది.

ప్రణాళికా తీర్మానానికి విషయ నిర్ణయ సభ ఏకగ్రీవామోదం

అభ్యంకర్ నగర్, జనవరి 8

తృతీయ ప్రణాళిక పట్ల కాంగ్రెస్ పార్టీ అనుసరించదగు విధానాన్ని స్థూలంగా సూచిస్తున్న ప్రణాళికా తీర్మానాన్ని అఖిల భారత కాంగ్రెస్ 64 వ మహాసభ విషయ నిర్ణయ సభ ఈ రోజున ఏకగ్రీవంగా ఆమోదించినది.

తీర్మానానికి మూడు సవరణలు సంబంధించిన ఉప సంఘం పరిశీలనలో ప్రతిపాదించబడినవి. ఓటింగ్‌లో సవరణలన్నీ వీగిపోయినవి. అతరువాతతీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడినది.

శ్రీ ఢేబర్ సభకు అధ్యక్షత వహించారు. విషయ నిర్ణయసభలో ముందుగా విదేశాంగ వ్యవహారాల పై చర్చజరిపే ఆచారానికి స్వస్తి చెప్పి, ప్లానింగ్ తీర్మానంపై చర్చ జరుపుతున్నామని ప్రారంభోపన్యాసంలో శ్రీ ఢేబర్ అన్నారు. వ్యవసాయోత్పత్తి సమస్య పరిశీలనకు ఒక ఉప సంఘం, మూడవ ప్రణాళికను గూర్చి యోచించటానికి ఒక ఉపసంఘం గత హైదరాబాద్ సమావేశంలో నియమించబడిన విషయం సర్వజన విదితమేననీ, వ్యవసాయోత్పత్తికి సంబంధించిన ఉప సంఘం ఇదివరకే తన నివేదికను సమర్పించినదనీ శ్రీ ఢేబర్ అన్నారు

ప్లానింగ్ వ్యవహారాల పరిశీలనకు నియమించబడిన ఉప సంఘం తన నివేదికను సమర్పించటానికి కొంత కాలం పట్టగలదని ఆయనఅన్నారు. ప్లానింగ్‌కు

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనం,

ఆంధ్రప్రదేశ్ నాట్య సంఘం సమర్పించు బ్రహ్మాండమైన నృత్యాలు, నాటకాలు అంతర్జాతీయ ఖ్యాతి పొందిన

ది లిటిల్ బ్యాలెట్ ట్రూప్ (బొంబాయి) వారిచే హైదరాబాద్‌లో మొదటిసారిగా ప్రదర్శనలు

'రామాయణ'

జనవరి 10 వ తేదీన సాయంత్రం/6-[illegible] గంటలకు

మహాకవి కాళిదాసు రచించి

'మేఘదూత్'

జనవరి 11 వ తేదీన రాత్రి 8 గంటలకు

హైదరాబాద్ ఎగ్జిబిషన్ థియేటరులో

ప్రవేశరుసుములు: రు. 10, 5. 3, 1.

టిక్కెట్లు దొరుకు స్థలములు: థియేటరు (ఫోన్: 6425)

ఆంధ్రప్రదేశ్ నాట్య సంఘ కార్యాలయం (ఫోన్: 6284)

సెప్టెంబర్‌లోగా శుక్ర, కుజ గ్రహాలకు మనిషితో రాకెట్ల ప్రయోగం

కేప్ కెనాన్, జనవరి 8

రాకెట్‌లోకూర్చుని అంతరిక్షయాత్ర చేయటానికి తొలిసారిగా ఒక మానవునికి శిక్షణ ఇవ్వబడుతున్నదని ప్రముఖ రష్యన్ శాస్త్రవేత్త ప్రొఫెసర్ అనాటోల్ బ్లాగోనరవోవ్ ఆఫ్రికన్స్ వార పత్రిక "డై లాండ్ స్టెమ్"కు టెలిఫోన్ ద్వారా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో చెప్పారు.

ఈ మనిషి పేరు ఇవాన్ ఇగోర్‌స్కీ, వయస్సు 30సంవత్సరాలు, ఎత్తు 6 అడుగుల రెండంగుళాలు, బరువు 180 పౌనులు.

సోవియట్ విజ్ఞాన ఎకాడమీ సాంకేతిక శాస్త్ర విభాగం అధ్యక్షుడు రాకెట్ నిపుణుడు అయిన ప్రొఫెసర్ బ్లాగోనరవోవ్ శుక్ర, కుజ గ్రహాలకు, వీలైతే చంద్ర గ్రహానికి వచ్చే సెప్టెంబర్‌లోగా రష్యా రాకెట్లను పంపగలదని అన్నారు.

ఇక ప్రయోగాలు జరగవలసిన అవసరమేమీ లేదని ఆయన చెప్పారట, "మేము చేయవలసినదంతా చేశాము. వచ్చే జూన్ నెలలో శుక్ర గ్రహంలో రాకెట్ దింపటమే మిగిలిందని" ఆయన అన్నారు.

కాంగ్రెస్ అధ్యక్ష పదవికి శ్రీ సుబ్రహ్మణ్యం పోటీ చేయరట

అభ్యంకర్ నగర్, జనవరి 8

కాంగ్రెస్ అధ్యక్ష పదవికి శ్రీ న. సుబ్రహ్మణ్యం పోటీ చేయటం లేదని తమిళనాడ్ కాంగ్రెస్ ఉన్నత శ్రేణి నాయకుడొకడు నేడు తెలిపారు.

సుబ్రహ్మణ్యం కాంగ్రెస్ అధ్యక్షుడు కాగల గట్టి సూచనలు కన్పిస్తున్నాయని పత్రికలలో పడిన వార్తలను గురించి ప్రస్తావిస్తూ ఆ నాయకుడు సుబ్రహ్మణ్యం మద్రాసులో మంత్రి గానే ఉండి పోగలరని అన్నారు.

శ్రీ సుబ్రహ్మణ్యం కూడా ప్రముఖ కాంగ్రెస్ నాయకులతో తాము అధ్యక్ష పదవికి పోటీ చేయదలచుకో లేదని, ప్రస్తుతమున్న పదవి లోనే ఉండి పోవాలని నిర్ణయించు కున్నానని చెప్పినట్టు కూడా తెలుస్తున్నది.

పోటీ చేయాలని నాకు లేనేలేదు కేంద్రమంత్రి శ్రీ పాటిల్ స్పష్టీకరణ

అభ్యంకర్ నగర్, జనవరి 8

కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ఆశాభావంగా పోటీ చేయదలచిన ప్రచారంలో ఉన్న వార్తలను కేంద్ర రవాణా రాకపోకల మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడుసుస్పష్టంగా ఖండించారు

ఈ సందర్భంలో తన పేరును బయటకు తీసుకురావటం తనకు బాధాకరంగా ఉన్నదని, అదీకాక అధ్యక్ష స్థానానికి తాను నిలబడటం అధిష్టాన వర్గంలోని తన సహచరులలో కొందరికి ఇష్టంలేదని కూడా శ్రీ పాటిల్ నేడొక ప్రకటనద్వారా వెల్లడి చేశారు.

కాంగ్రెస్ అధ్యక్ష స్థానానికి పోటీ చేయాలని నాకు లేనేలేదు. ఈసందర్భంలో పత్రికలు నా పేరును పైకి తీసుకురావటం నన్ను, నా స్నేహితులను కూడా కలవర పెట్టడంగా ఉన్నది అని శ్రీ పాటిల్ పై ప్రకటనలో అన్నారు.

శ్రీ మధులిమాయే అరెస్టు

అభిల భారత సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు

హిస్సార్, జనవరి 8

అఖిల భారత సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ మధులిమాయే సోషలిస్టు ఉద్యమ ద్వితీయ "నియంత" శ్రీ మదిరామ్ సహరన్‌పాల్ మరి 22మంది సోషలిస్టు కార్యకర్తలను పంజాబ్ పోలీసులు నిన్న అరెస్టు చేశారు.

వీరు ఉపయోగించినట్టు భావించబడుతున్న ఒక జీపును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

శ్రీ లిమాయే ఒక బహిరంగ సభలో ప్రసంగించటానికి సిద్ధపడుతుండగా పోలీసులు [illegible] అరెస్టు చేశారు.

శ్రీ సంజీవరెడ్డికి స్వల్ప అస్వస్థత

హైదరాబాద్, జనవరి 8

ఎ. ఐ. సి. సి. మహాసభలలో పాల్గొనేందుకు ప్రత్యేక విమానంలో నాగపూర్‌లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారికి కొంచెం జబ్బుచేసిందని నేడిక్కడకు చేరిన సమాచారం వల్ల తెలియవచ్చినది.

శ్రీ సంజీవరెడ్డి నాగపూర్‌లోనున్న కార్యక్రమాన్ని, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల పర్యటన కార్యక్రమాన్ని రద్దు చేసుకొని నేటి రాత్రి కొద్ది రోజులపాటు చికిత్స పొందటానికి తాను నాగపూర్ నుంచి విమానంలో నేరుగా మద్రాసు వెడుతున్నారు. శ్రీ సంజీవరెడ్డి మద్రాసు జనరల్ హాస్పిటల్ హోనరరీ సర్జన్ డాక్టర్ ఎ. ఎస్. రామకృష్ణగారి ఇంట్లో బసచేస్తారు.

భిలాయ్ కర్మాగారంలో మొదటి గాలి బట్టీ జనవరి 26 న ప్రారంభిస్తుందట

జంషెడ్‌పూర్, జనవరి 8

భిలాయ్ ఉక్కు కర్మాగారంలోని మొదటిగాలిబట్టీ జనవరి 26 వ తేదీ రిపబ్లిక్ దినోత్సవంనాడు పని ప్రారంభిస్తుందని ఇక్కడ తెలియవస్తున్నది. అది పని ప్రారంభించిన 24 గంటలలోగా రోజుకు వేయిటన్నుల చొప్పున ప్రభుత్వ రంగంలో దుక్కాయినుము తయారవుతుందని భావించబడుతున్నది.

భిలాయ్ కర్మాగారం వచ్చే సంవత్సరంనుంచి ఉక్కును ఉత్పత్తిచేయటం జరుగుతుంది. ప్రకర్మాగారంలో మొత్తం మీద 8 గాలిబట్టీలుఉంటాయి. గాలిబట్టీ నిర్మాణంతో మొత్తం ప్రాజెక్టులో మొదటిదశ పూర్తిఅయినట్టు భావించబడుతున్నది.

ఇంతవరకు, ఉక్కుకట్టలకు, ఇంజనీరింగ్ శాఖకు మరమ్మతులకు సంబంధించిన విద్యుచ్ఛక్తిశాఖకు, ప్రాణవాయువు ఉత్పత్తికి, గాలిబట్టీకి సంబంధించిన మరమ్మతులకు, రైల్వేలకు సంబంధించిన నిర్మాణాలు పూర్తిఅయినాయి. 24 వేలకిలో వాట్ల విద్యుచ్ఛక్తిని తయారుచేసే పవర్ స్టేషన్ నిర్మాణం చాలవరకు పూర్తిఅయింది.

మంగోలియాలో తిరుగుబాటు జరిగిందన్న వార్తలు అబద్ధమని మంగోలియన్ వార్తా సంస్థ ఈ రోజున ప్రకటించినది.

స్త్రీ విద్యాభివృద్ధికి సత్వర చర్యలు

జాతీయ మండలిని ఏర్పాటు చేయాలని కమిటీ సిఫార్సు

న్యూఢిల్లీ, జనవరి 8

బాలికల, స్త్రీలవిద్యకు ఒకజాతీయ మండలిని "వీలైనంత త్వరలో" ఏర్పాటుచేయాలని స్త్రీవిద్య జాతీయ కమిటీ సిఫార్సు చేసినది.

గత మేనెలలో శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ అధ్యక్షతన ఏర్పాటు చేయబడిన ఈకమిటీ జనవరి 5 వ తేదీనాడు తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించినది. కొన్నేళ్ళవరకు స్త్రీ విద్యా సమస్యను ప్రధానసమస్యగా పరిగణించి, స్త్రీపురుషుల విద్యాభ్యాసంలో ప్రస్తుతమున్న వ్యత్యాసాన్ని వీలైనంతత్వరలో తొలగించటానికి గట్టిచర్యలు తీసుకోవాని కమిటీ సిఫార్సు చేసినది.

స్త్రీ విద్యా సమస్య చాలా ముఖ్యమైన సమస్య అని, జాతీయంగా దానికి చాలా ప్రాముఖ్యం కలదని అందుచేత ఈ విషయంలో శీఘ్ర గతిని అభివృద్ధి సాధించటానికి కేంద్రప్రభుత్వం బాధ్యత తీసుకోవలసిన అవసరం కలదని నివేదిక అభిప్రాయపడినది. [illegible] విద్యాభివృద్ధికి కేంద్రప్రభుత్వం లక్ష్యాలను నిర్ణయించి వాటిని సాధించటానికి సమగ్రమైన అభివృద్ధి ప్రణాళికలను సిద్ధపరచి రాష్ట్రప్రభుత్వాలకు మార్గం చూపాలని, ఆమోదం పొందిన ప్రణాళికలను అమలు పరచటానికి కేంద్ర ధన సహాయం కూడా చేయాలని నివేదిక సిఫార్సు చేస్తున్నది.

ఆల్మోరాలో వరుసగా భూకంపాలు జిల్లా మేజిస్ట్రేట్ వెల్లడి

ఆల్మోరా, జనవరి 8

ఆల్మోరా జిల్లాలోని దన్‌పూర్ పట్టిలో డిసెంబరు 28 వ తేదీ నుంచి జనవరి 4 వ తేదీ వరకు ప్రతిరోజు భూమి స్వల్పంగా కంపిస్తూనే ఉన్నది.

పై భూకంపాల వల్ల దన్‌పూర్ పట్టిలో సంభవించిన నష్టం సుమారు 3 లక్షల వరకు ఉంటుందని ప్రభుత్వ అంచనాలు తెలుపుతున్నాయి.

భూకంపం మూలంగా టార్‌సాల్ పటియసార్ గ్రామంలో ఒకపెద్ద కొండ రాయి దొర్లటం వల్ల ముగ్గురు గ్రామస్థులు మరణించారని ఆల్మోరా జిల్లా మేజిస్ట్రేట్ నేడిక్కడ వెల్లడి చేశారు.

దన్‌పూర్ పట్టిలోని ఆహార్ లోయ, కన్‌కర్మి ప్రాంతాలలోని ప్రభుత్వ భవనాలు డిసెంబరు 28 వ తేదీన సంభవించిన భూకంపం వల్ల తీవ్రంగా దెబ్బతిన్నాయని మేజిస్ట్రేట్ అన్నారు.

పై భూకంపాలకు కారణమేమిటో పరిశీలించ వలసిందిగా జిల్లా అధికారులు భూగర్భ శాస్త్ర పరిశోధన శాఖను కోరినట్టు తెలుస్తున్నది.

ఫ్రాన్స్ అధ్యక్షుడుగా జనరల్ డిగాల్ పదవీ స్వీకారం

పారిస్, జనవరి 8

జనరల్ చార్లెస్ డిగాల్ ఈ రోజు ఫ్రాన్స్ 17 వ అధ్యక్షునిగా అధికారం స్వీకరించారు.

ఐదవ రిపబ్లిక్‌కు అధ్యక్షుడుగా జనరల్ డిగాల్ పదవీస్వీకారం చేస్తుండగా 21 తుపాకులు ప్రేల్చబడినవి. మూడవ నెపోలియన్ అనంతరం ఇంత ఎక్కువ అధికారాలుగల అధ్యక్షుడు పదవిలోకి రావటం ఇదే ప్రథమం.

సూత్న ప్రధానిగా మైకేల్ డేబర్

ఫ్రాన్స్ నూతన ప్రధానిగా ఎమ్. మైకేల్ డేబర్ నియమించ బడినారు. శ్రీ డేబర్ తమ మంత్రివర్గం సభ్యుల పేర్లను తర్వాత ప్రకటిస్తారు.

రాష్ట్రపతి బొంబాయి ఆగమనం

బొంబాయి, జనవరి 8

బొంబాయి రాష్ట్రంలో ఐదురోజులు గడపటానికి గాను రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఈ రోజు రాత్రి ప్రత్యేక రైలులో ఇక్కడికి వచ్చారు.

సెంట్రల్ రైల్వేస్టేషన్‌లో గవర్నర్ శ్రీ శ్రీప్రకాశ్, రాష్ట్ర మంత్రులు, నగర మేయర్ షెరిఫ్, రాష్ట్రపతికి స్వాగత మిచ్చారు.

గవర్నర్‌తో కలిసి రాష్ట్రపతి రాజ భవన్‌కు వెళ్ళారు. బొంబాయి నగరంలో రాష్ట్రపతి మూడు రోజులు [illegible]

రాజభవన్ వరకు దారిపొడుగునా వేలాది ప్రజలు నిల్చుని రాష్ట్రపతికి హర్షధ్వానాలతో స్వాగతం చెప్పారు.

పల్లెటూరి ముసలమ్మ మనస్తత్వాన్ని బోలిన విధానం

కాంగ్రెస్ వ్యవసాయ విధానంపై యు. పి. సభ్యుని విమర్శ

అభ్యంకర్ నగర్, జనవరి 8

కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న వ్యవసాయ విధానం తన కేంద్రకావాలో తెలియని పల్లెటూరి ముసలమ్మ వైఖరివలె ఉన్నదని శ్రీ పూల్ సింగ్ (యు. పి.) నేడు అన్నారు.

ప్రణాళికా తీర్మానంపై ప్రసంగిస్తున్న శ్రీ పూల్ సింగ్ దేశంలో వ్యవసాయం వాతావరణంపై ఆధారపడి ఉండరాదని అన్నారు. మంచి వర్షాలు పడ్డాయి గనక పంట బాగావస్తుందని ఆశించటం తమాషాగా ఉంటుందని, చేతికి, నోటికి మధ్యలోనే ముద్ద జారిపోయే అవకాశం లేకపోలేదని ఆయన అన్నారు.

రాత్రి పూట చలిచేసినప్పుడు రజాయి కొనుక్కుందామని తెల్లవారి ఎండరాగానే కొనుక్కోవటం ఎందుకు డబ్బు దండగ అని ఆలోచించే పల్లెటూరు ముసలమ్మ మనస్తత్వంవలె ఉన్నది ఈ విధానం అని ఆయన అన్నారు.

ఘనా ప్రధాని నిష్క్రమణ

బొంబాయి, జనవరి 8

[illegible] 15 [illegible] టన పూర్తిచేసుకొని ఘనాప్రధాని శ్రీ క్వామే ఎన్‌క్రూమా నేడిక్కడినుంచి కైరో ప్రయాణమైవెళ్ళారు.

నగర కార్పొరేషన్‌కు మిగులు బడ్జెట్

నిర్మాణ కార్యక్రమాలకు అధిక మొత్తాల కేటాయింపు

హైదరాబాద్, జనవరి 8

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ 1959-60 సంవత్సరపు బడ్జెటులో 7,146 రూపాయల మిగులు చూపించబడింది. ఈ బడ్జెటును డిప్యూటీ మేయర్ శ్రీ గులామ్ మహమ్మద్ ఖాన్ లోధీ ఈరోజు సాయంకాలం కార్పొరేషన్‌కు సమర్పించారు.

స్థాయీ సంఘాధ్యక్షుడు శ్రీ విశ్రామ్‌దేవ్ సిద్ధపరచిన అంచనాల ప్రకారం వచ్చేయేడు కార్పొరేషన్ ఆదాయం 1,19,77,844రూపాయలు ఐతే, వ్యయం 1,19,71,198 రూపాయలు మాత్రం ఉంటుంది. కార్పొరేషను ఆదాయపు అంచనాలలో ప్రభుత్వం గ్రాంటుగా ఇస్తుందని భావించబడుతున్న 10,28,500 రూపాయలు కూడా చేర్చబడినవి. కాని 1959-60 సంవత్సరంనుంచి గ్రాంటు నిలిపివేస్తామని ప్రభుత్వం కార్పొరేషన్‌కు ఇదువరకే తెలియపరచినది. దేశంలో మూడవ పెద్ద కార్పొరేషన్ అయిన హైదరాబాద్ కార్పొరేషన్ బాధ్యతల దృష్ట్యా ప్రభుత్వం తప్పక సహాయాన్ని చేయగలదని కార్పొరేషన్ ఆశిస్తున్నది. కార్పొరేషన్ తన ఆదాయాన్ని హెచ్చించటానికి ప్రయత్నిస్తున్నది అన్నది పన్ను సవరింపుల ఫలితంగా 1958-59 లో అదనంగా 14,35,000 రూపాయలు లభించ గలదని ఆశించబడుతున్నది. కార్పొరేషన్‌కు రావలసిన బాకీలు సుమారు 22 లక్షల రూపాయల వరకు ఉన్నాయి. దీనిలో సగంభాగం వసూలు చేయగలనని కమిషనర్ ఆశిస్తున్నారు.

కాని వీలైనంత ఎక్కువ మొత్తాన్ని వసూలు చేయటానికి వెంటనే చర్యలు గైకొనాలని స్థాయీ సంఘం ఆదేశించినది.

బడ్జెటు అంచనాలను వివరిస్తూ శ్రీ విశ్రామ్‌దేవ్ 1958 అక్టోబర్ ఒకటవ తేదీ నుంచి వినోద పన్ను వసూలు చేసే బాధ్యతను ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్నదని, వసూలైన మొత్తంలో నుంచి నూటికి 80 వంతులు కార్పొరేషన్‌కు ఇవ్వటానికి నిర్ణయించినదని,

(మిగతా 4వ పేజీలో)

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనం, హైదరాబాద్

(1959 జనవరి 1 నుంచి ఫిబ్రవరి 10 వరకు)

నేడు స్త్రీలకు ప్రత్యేకం

ఎగ్జిబిషన్ ఆవరణలోకి స్త్రీలకుమాత్రమే ప్రవేశార్హత ఉన్నది.

పశుప్రదర్శనం: 1959 జనవరి 10, 11 తేదీలు

విశ్వావసు నామ సంవత్సరం
శుక్రవారం, జనవరి 9, 1959
మార్గశిర అమావాస్య
అమావాస్య మ॥ 11-15
పూర్వాషాఢ మ॥ 2-39
వర్జ్యం రా 10-21 మొ॥ 11-55 వ

ఆంధ్రజనత

టెలిఫోన్ నెంబర్లు
సంపాదక వర్గం: 4308
మేనేజ్‌మెంట్: 4950

శుక్రవారం, జనవరి 9, 1959

రోడ్ల నిర్మాణం

ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ 23వ సమావేశాన్ని ప్రారంభించిన సందర్భంలో గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ వెలిబుచ్చిన అభిప్రాయాలతో ఏకీభవించనివారు ఉండరు. మనం మన సాధన సంపత్తిని సక్రమంగా వినియోగించుకోవాలంటే మారు మూల గ్రామాలకు సైతం రాకపోకల సౌకర్యాలను కల్పించటం అత్యవసరమని శ్రీ సచార్ అన్నారు. వారు చెప్పిన దానిలో ఎంత మాత్రం అతిశయోక్తి లేదు. రాక పోకల సౌకర్యాలు లోపిస్తే మనం సాధించిన ఆర్థికాభివృద్ధి నిరర్థకం కాగలదనటం నిర్వివాదం. ఇంతే కాదు. రాక పోకల విషయంలో శ్రద్ధ వహించకపోతే, అసలు ఆర్థికాభివృద్ధి కుంటుపడక తప్పదు. ఇందుకు నేటి మన గ్రామీణ ప్రాంతాలే ప్రత్యక్ష నిదర్శనం. శ్రీ సచార్ చెప్పినట్లు, పూర్వం విదేశపాలకులు రోడ్ల నిర్మాణం విషయంలో రాజకీయ ప్రయోజనాలకు, పరిపాలనకు సంబంధించిన అవసరాలకు మాత్రమే ప్రాధాన్య మిచ్చారు. వారి రోడ్ల నిర్మాణ విధానాలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఎంత మాత్రం దోహదం చేయలేదు. అందుచేతనే, గ్రామీణ ప్రాంతాలు ఆర్థికంగా చాలా వెనుకబడి పోయినవి. దేశ ఆర్థికాభివృద్ధి విషయంలో గ్రామీణ ప్రజలు యథోచిత పాత్రను నిర్వహించ లేకపోవటానికి కూడా ఇదే కారణం. ఈ అశ్రద్ధ వల్లనే గ్రామాలకు, పట్టణాలకు మధ్య పెద్ద అగాధం ఏర్పడినది.

దేశ ఆర్థికాభివృద్ధికి రాక పోకల సౌకర్యాలకు అవినాభావ సంబంధం ఉన్నదన్న విషయాన్ని అంతా అంగీకరిస్తున్నారు. రవాణా సమస్యలు అనేకఆర్థిక ఇబ్బందులకు దారి తీస్తున్నవని అందరికీ తెలుసు. దేశంలో రైల్వేలు చెప్పుకో తగినంతగా అభివృద్ధి చెందినప్పటికీ, దేశంలో తలపెట్టిన అభివృద్ధి కార్యక్రమాల వల్ల ఉత్పన్నం కాగల రవాణా సమస్యలను అవి పూర్తిగా తీర్చజాలవు. 1961 నాటికి భారత రైల్వేలు 1,900 లక్షల టన్నుల సరుకును చేరవేయగల స్తోమతను సంపాదించగలవని అంచనా వేసారు. కాని, అప్పటికి మన రవాణా అవసరాలు 2,150 లక్షల టన్నుల వరకు పెరగ గలవని జ్ఞాపకం ఉంచుకొంటే, రాకపోకలసౌకర్యాలను వృద్ధి చేయటంలో ఇంకా ఎంత కృషి జరుగ వలసి ఉన్నదో ఊహించుకొనవచ్చును. ఏదిపమైనప్పటికీ, శ్రీ మాస్కర్నస్ స్పష్టం చేసినట్టు, రవాణా సౌకర్యాల విషయంలో రైల్వేలు మన అవసరాలను పూర్తిగా తీర్చజాలవు. అందుచేత, రైల్వేల అభివృద్ధితోపాటు, దేశావసరాలకు అనుగుణ్యంగా రోడ్డు రవాణా సౌకర్యాలను వృద్ధిచేయక తప్పదు. పైగా, గ్రామీణ ప్రాంతాల ఆర్థికాభివృద్ధి దృష్ట్యా పరిశీలిస్తే, ప్రస్తుత తరుణంలో రోడ్డు రవాణా సౌకర్యాల విషయంలో ఎక్కువగా శ్రద్ధ వహించటం తప్పనిసరి అని విదితం కాగలదు.

సోవియట్ రాకెట్ సూర్యమండల ప్రదక్షిణాలు

ప్రారంభమైనట్టు టాస్ ప్రకటన

మాస్కో, జనవరి 7

ఇటీవల చంద్రమండలాన్ని అధిగమించి, విశ్వాంతరాళంలో కొన్ని లక్షల మైళ్ళు ప్రయాణం సాగించిన సోవియట్ రాకెట్ నేడు సూర్యప్రదక్షిణాలు ప్రారంభించినది.

రాకెట్ సూర్య మండల ప్రదక్షిణాలకు అనువైన కక్ష్యలో నేడు ప్రవేశించినట్టు టాస్ ప్రకటించినది. సోవియట్ రాకెట్ ఇంతవరకు విశ్వాంతరాళంలో 9 లక్షల మైళ్ళు ప్రయాణించినదని, రాకెట్, భూమి ఒకదానికొకటి దూరదూరంగా సాగిపోతుండటం వల్ల రెండిటి మధ్య దూరం క్రమంగా పెరిగిపోతున్నదని టాస్ ప్రకటించినది.

రాకెట్‌కు, భూమికి మధ్యగలదూరం కంటె అంగారక గ్రహానికి రాకెట్‌కు మధ్యగల దూరం తక్కువ. జనవరి 14వ తేదీన రాకెట్ సూర్యమండలానికి అతి సమీపంగా ఉంటుంది. అప్పుడు ఈ రెంటికీ మధ్యగల దూరం దాదాపు 907 లక్షల మైళ్లు. దానిపేగం-సూర్యమండలాన్ని చుట్టుతున్నపుడు-సెకందుకు 19.88 మైళ్లు.

ఐదు సంవత్సరాలకు ఒకసారి రాకెట్‌ను చూడవచ్చునట

ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి, సూర్య ప్రదక్షిణాలు చేస్తున్న రాకెట్ భూమికి దగ్గరగా-భూమిపై నుంచి చూడటానికి వీలైనంత దగ్గరగా-రాగలదని లెనిన్‌గ్రాడ్ సమీపంలోని విల్కోవో గ్రహ పరిశోధనాలయం వైజ్ఞానిక కార్యదర్శి లెలియజేసినట్టు టాస్ వెల్లడించినది.

గుజరాత్ సమస్య

వచ్చే నెలలో పార్లమెంటు ముందు ప్రదర్శనలు జరపటానికి పరిషత్తు యోచన

అహమ్మదాబాద్, జనవరి 7

మహా గుజరాత్ సమస్య విషయంపై పార్లమెంటు దృష్టిని కేంద్రీకరించటానికిగాను వచ్చే నెల ఢిల్లీలో పార్లమెంటు సమావేశమై నప్పుడు అక్కడ సామూహిక ప్రదర్శనలు (మోర్చా) జరపటానికి మహాగుజరాత్ పరిషత్తు వారు యోచిస్తున్నారు. జనవరి 25వ తేదీన జరుగనున్న పరిషత్తు జనరల్ కౌన్సిల్ సమావేశంలో ఈ విషయం పరిశీలించబడి ఒకనిర్ణయం తీసుకోవటం జరుగుతుందని పరిషత్తు కార్యదర్శి శ్రీ హరిహర్ ఖాంభోల్జా నేడు ఇక్కడ అన్నారు. ప్రదర్శనలు గుజరాత్, సౌరాష్ట్రాల నుంచి ప్రారంభమై ఢిల్లీ వరకు సాగుతాయట.

బొంబాయి పునర్ విభజన విషయంపై సంయుక్తాంధ్రోద్యమ జరపటానికిగాను ఆ మధ్య మహారాష్ట్ర సమితి, గుజరాత్ పరిషత్తు నాయకుల మధ్య జరిగిన సంప్రదింపులలో ప్రతిష్టంభన ఏర్పడటం, దానిని పురస్కరించుకొని ఆదృష్ట్యా ప్రస్తుతం ఉన్న రాజకీయ పరిస్థితినిగూర్చి కూడా కౌన్సిల్ చర్చిస్తుందని శ్రీ ఖాంభోల్జా అన్నారు.

క్విమోయ్ దీవులపై శతఘ్ని వర్షం

తైపే, జనవరి 7

క్విమోయ్ దీవులపై కమ్యూనిస్టు చైనా 30 వేల శతఘ్ని గోళాలను ప్రయోగించినట్టు కోమింటాంగ్ రక్షణ శాఖ నేటి రాత్రి ప్రకటించినది.

క్విమోయ్ దీవులలో నేటి మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఏడుగంటలలోగా మొత్తం 33,252 శతఘ్ని గోళాలు ప్రేలినట్టు రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటనలో వెల్లడించబడినది. క్విమోయ్ పరిసరాలలోని పట్టణ ప్రాంతాలలో నేడు అధికంగా నష్టం వాటిల్లినట్టు సైనిక సమాచార కేంద్రం ప్రకటించినది.

వెనుక ప్రయోగించ బడిన గోళాల సంఖ్య ప్రమాణంలో నేడు ప్రయోగించ బడినవి పెద్దవని కూడా సమాచార కేంద్రం ప్రకటించినది.

నగరంలో "వీధిరోమియోల" అరెస్టు

హైదరాబాద్, జనవరి 7

నారాయణగూడలోని ఆంధ్ర బాలికోన్నత పాఠశాల ముందు పోలీసులు ఈరోజున నల్గురు కాలేజి విద్యార్థులతో సహా మొత్తం 10 మంది "వీధి రోమియోలను" అరెస్టు చేశారు.

ఈ "రోమియోలు" స్కూలుకు వెళ్ళే అమ్మాయిలను అవస్థ పెడుతూ ఉన్నారట.

తర్వాత వారు జామీన్‌పై విడుదల చేయబడ్డారు. కొంత కాలం నుంచి నగరంలో స్కూళ్లకు, కాలేజీలకు వెళ్ళే అమ్మాయిల పట్ల వీధులలో కొందరు అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని పోలీసులకు ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ అసభ్య ప్రవర్తనను అరికట్టడానికి పోలీసులు నగరంలో అరెస్టులు ప్రారంభించారు.

బ్రిటిషు కౌన్సిలు స్కూలరుషిప్పులు

న్యూఢిల్లీ, జనవరి 7

యునైటెడ్ కింగ్‌డమ్‌లో 1959-60 వ సంవత్సరంలో భాషాశాస్త్రం, విదేశ భాషగా ఆంగ్లం బోధన, ఆంగ్లభాష, ఆంగ్ల సాహిత్యాలలో విద్యాభ్యాసం, పరిశోధనలకు భారతీయులకు బ్రిటిషు కౌన్సిలు 10 స్కాలరు షిప్పులను ప్రకటించినదని కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఒక పత్రికా ప్రకటనలో తెలియచేసింది.

ఈ స్కాలరు షిప్పులు ఒక విద్యా సంవత్సరానికి అనగా 10 నెలల కాలానికి వుంటాయనీ, వ్యక్తి పోషణకు గ్రాంటు, బోధనా రుసుము గ్రాంటులు, పరికరాలకు సాలీనా యిచ్చే 10 పౌనుల గ్రాంటు, భారత దేశం నుంచి బ్రిటనుకు రాకపోకల ఖర్చులు, బ్రిటనులో అనుమతించిన ప్రయాణాలకయ్యే ఖర్చులూ యిందులో చేరి వుంటాయని ఆ ప్రకటన తెలుపు తున్నది.

ఆప్రకటనలో యింకా యిలాఉన్నది: అభ్యర్థులు తాము ఉన్నతశిక్షణపొందే పరిశోధనలు జరిపేవిషయంలో కనీసం రెండవతరగతి మాస్టర్సుడిగ్రీని పొంది వుండి, బోధనలోను, లేకఆంగ్ల అధ్యాపకత్వంలోను లేక విశ్వవిద్యాలయాలు, పరిగణనపొందిన, విద్యాసంస్థలలోనూ డిగ్రీ, పోస్టుగ్రాడ్యుయేటు తరగతులవారికి బోధనలోనూ కనీసం మూడు సంవత్సరాల అనుభవం కలిగివుండాలి. మరి ప్రత్యేకపరిస్థితులలోమాత్రం పై అర్హతలన్నీ పూర్తిగాలేనట్టి అభ్యర్థుల విషయం పరిశీలిస్తారు. అభ్యర్థులు విశ్వవిద్యాలయాలలోనూ, వాటికి పోలిన ఉన్నతవిద్యా సంస్థలలోనూ, పరిగణన పొందిన కళాశాలలలోనూ అధ్యాపకులుగావుండి, తమతమ యజమానుల చేత పంపబడేవారైవుండాలి. సాధారణంగా అభ్యర్థులు 23-35 సంవత్సరాల మధ్యవయస్సు కలిగివుండాలి. ప్రత్యేక పరిస్థితులలోమాత్రం పైవయోవర్గం వెలుపలి వారుకూడపరిశీలించబడతారు.

నిర్ణీత దరఖాస్తు ఫారాలు, యితర వివరాలు న్యూఢిల్లీ, బొంబాయి, కలకత్తా, మద్రాసు నగరాలలోని బ్రిటిషు కౌన్సిలు ప్రాంతీయ ప్రతినిధుల నుంచిగాని, న్యూఢిల్లీ లోని భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ స్కాలరుషిప్పుల శాఖ నుంచిగాని పొందవచ్చును.

పూర్తి చేసిన నిర్ణీత దరఖాస్తు ఫారాలను 1959 ఫిబ్రవరి 5 వ తేదీలోగా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకూ, విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్లకూ, కళాశాలల ప్రిన్సిపాళ్లకు పంపాలి.

రిపబ్లిక్ దిన క్రికెట్ మ్యాచ్

హైదరాబాద్, జనవరి 7

రిపబ్లిక్ దినోత్సవాల సందర్భాన జనవరి 26 న ఫతేమైదాన్‌లో జరిగే క్రికెట్ మ్యాచ్‌లో జంట కార్పొరేషన్ల మేయర్లు, మంత్రులు, కార్పొరేటర్లు పాల్గొంటారు. ఈ మ్యాచ్‌లో గవర్నరు జట్టు, ముఖ్య మంత్రి జట్టు పోటీ చేస్తాయి. తాను గవర్నరు జట్టులో ఆడతానని నగర మేయరు శ్రీ కృష్ణస్వామి ముదిరాజుగారు తెలిపారు. ఈ ఉత్సవ సందర్భాన సికింద్రాబాద్, హైదరాబాద్ కార్పొరేషన్ల సంఖ్య మధ్య టగ్ ఆఫ్ వార్ కూడా జరుగుతుందని నగర మేయరు అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ముద్రాపకుల సంఘ సమావేశం

హైదరాబాద్, జనవరి 8

ఆంధ్రప్రదేశ్ ముద్రాపకుల సంఘం ప్రథమ వార్షిక సర్వసభ్య సమావేశం ఈనెల 25వ తేదీన సాయంత్రం 4 గంటలకు సంఘ కార్యాలయంలో జరుగుతుంది.

కేరళ రాష్ట్రంలో కాంగ్రెస్‌వాది హత్య

బహిరంగ సభలో కమ్యూనిస్టుల అల్లరి

ఫలితంగా జరిగిన దుస్సంఘటన

కొట్టాయం, జనవరి 7

ఇక్కడకు పదిమైళ్ళ దూరంలో గల వెల్లూరులో గత ఆదివారంనాడు జరిగిన సంఘర్షణల ఫలితంగా ఒక కాంగ్రెస్ వాది కత్తిపోట్లకు గురయై మరణించాడు.

ఇటీవల కమ్యూనిస్టు పార్టీ నుంచి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరిన శ్రీ పి. జె. కురియన్‌పై కమ్యూనిస్టులు దౌర్జన్యం జరిపినందుకు ఆక్షేపణ తెలియజేయటానికిగానుఅసెంబ్లీసభ్యుడు శ్రీ పి. సి. చరియన్ అధ్యక్షతన ఒక బహిరంగ సభ జరిగినదనీ, ఈ సందర్భంలో కమ్యూనిస్టు సానుభూతిపరులు రాళ్ళు, కత్తులు ప్రయోగించారనీ ఇక్కడకు చేరిన వార్తల వల్ల తెలుస్తున్నది. సభ జరుగుతుండగా కమ్యూనిస్టు సానుభూతి పరులని చెప్పబడుతున్న కొందరు ఒక మూల నుంచి వక్తలకు వ్యతిరేకంగా కేకలు పెట్టడం ప్రారంభించారనీ, ఆ తర్వాత గలాభా తీవ్రరూపం ధరించి, రాళ్ళు, కత్తులు స్వేచ్ఛగా ప్రయోగించ బడినవనీ, సంఘర్షణలో ఒక కాంగ్రెస్‌వాది కత్తిపోట్లవల్ల మరణించటం, కమ్యూనిస్టు అని చెప్పబడుతున్న మరొకరు గాయపడటం జరిగిందనీ తెలుస్తున్నది. గాయపడిన కమ్యూనిస్టు కొట్టాయం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.

శ్రీ మహమ్మద్ హుస్సేన్‌కు చదరంగం ఛాంపియన్‌షిప్

హైదరాబాద్, జనవరి 8

వై. ఎమ్. సి. ఏ. ప్రథమవార్షిక చదరంగం ఛాంపియన్ షిప్ పోటీలలో శ్రీ మహమ్మద్ హుస్సేన్ రాష్ట్ర ఛాంపియన్‌గా ప్రకటించ బడినారు.

ఈ పోటీలు రాత్రి పొద్దుపోయి సమాప్తమైనవి. శ్రీ సి. బాపిరాజు ద్వితీయుడుగానూ, శ్రీ ఆర్. వి. ఎస్. మూర్తి తృతీయుడుగానూ, శ్రీ సయ్యద్ హుస్సేన్ ఆలీ నాల్గవ వాడుగాను పరిగణించబడినారు.

ఈ పోటీలలో 26 మంది పాల్గొన్నారనీ, అంతర్జాతీయ స్విస్ పద్ధతిననుసరించి ఈ పోటీలు జరిగాయనీ వై. ఎమ్. సి. ఏ. చదరంగంక్లబ్ కార్యదర్శి శ్రీ బాపి రాజుగారు తమ నివేదికలో తెలిపారు.

వెనుకబడిన తరగతుల సముద్ధరణ

సాంఘిక సంక్షేమశాఖ కార్యకలాపాలకు ప్రభుత్వ సంతృప్తి

హైదరాబాద్, జనవరి 7

సహాయానికి అర్హులైన వెనుకబడిన తరగతుల వారినీ, షెడ్యూల్డు జాతుల వారినీ ఉద్ధరించడానికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ 1955-56లో జాగా కృషి సాగించినందుకు ప్రభుత్వం వారు సంతృప్తి వెల్లడించారు.

ఈ శాఖ నివేదిక (1955-56) రెండు భాగాలుగా విభజింపబడి ఉన్నది. మొదటి భాగంలో వెనుకబడిన తరగతులవారినీ, షెడ్యూల్డు తరగతుల వారినీ ఉద్ధరించడానికి జరిగిన కార్యకలాపాలు వివరించ బడినవి. రెండవ భాగంలో యానాదులు, సుగాలీలు మొదలైన ఆదిమ జాతుల సముద్ధరణకు జరిగిన కృషి వివరించబడింది. యీ నివేదిక సంతృప్తికరంగా ఉన్నదనే అభిప్రాయాన్ని ప్రభుత్వం వెల్లడించింది.

ఈ శాఖ 451 హరిజనసంక్షేమ పాఠశాలలు నిర్వహించింది. 5 ప్రాథమిక పాఠశాలలు మంజూరు చేయబడినవి వీటిలో విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలో నాలుగు పాఠశాలలు తెరవబడినవి. ఈ హరిజన పాఠశాలలలో చదివే 15,413 మంది పిల్లలకు మధ్యాహ్న భోజనం పెట్టబడింది. ఇందుకు రూ 5,29,749-12-0 ఖర్చయింది. 3,021 విద్యార్థి వేతనాలు యివ్వ బడినవి ఇందుకు రూ. 9,40,680 ఖర్చయింది సహాయానికి అర్హులైన కులాల వారికీ, ఈ కులాలనుండి మతాంతరులైన విద్యార్థులకు రూ 7,500 గ్రాంటుగా యివ్వబడినవి. నివేదిక సంవత్సరంలో కళాశాలలలో చదివే విద్యార్థుల స్కాలర్‌షిప్పులకు రూ 4,32,179 ఖర్చు చేయబడింది. వృత్తి విద్యా కోర్సులకు 211 స్కాలర్ షిప్పులివ్వడానికి రూ 79,117 ఖర్చు చేయబడింది. హాస్టెల్సులోని హరిజనుల భోజనానికిగాను రూ 1,34,700 ఖర్చు చేయబడింది. విముక్త జాతుల విద్యార్థులకుగాను ప్రత్యేకంగా 31 పాఠశాలలు నిర్వహించ బడినవి. వీటిలో 47మందిఉపాధ్యాయులుపనిచేశారు. 1649 మందిపైగా పిల్లలు పాఠశాలలకు హాజరైనారు.

ఉన్నతాధికారుల విచారణకు కమిటీ ఏర్పాటు

అయూబ్‌ఖాన్ కొత్త ఆర్డినెన్స్

కరాచీ, జనవరి 7

ఉన్నతాధికారుల ప్రవర్తనపై విచారణ జరిపించటానికి ప్రభుత్వానికి అధికారమిచ్చే ఒక ఆర్డినెన్సును పాకిస్తాన్ అధ్యక్షుడు జనరల్ అయూబ్‌ఖాన్ నేడు జారీచేశారు.

ఈ ఆర్డినెన్స్‌వల్ల సుప్రీం కోర్టు, న్యాయమూర్తులు, రాష్ట్ర గవర్నర్లు, హైకోర్టు న్యాయమూర్తులు, అడ్వకేట్ జనరల్, ఆడిటర్ జనరల్ మున్నగు ఉన్నతాధికారుల ప్రవర్తనపై విచారణ జరిపించవచ్చు. అంతేగాక సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి, హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులు తప్పించి, దేశంలోనిపఅధికారి ప్రవర్తనపై సైనా ప్రభుత్వం విచారణ జరిపించవచ్చు. ఇలా విచారణ జరపటానికిగాను ప్రత్యేకంగా ఒక కమిటీ నియమించబడినది ఈ కమిటీకి సివిల్‌కోర్టు అధికారాలుంటాయి. కమిటీ విచారిస్తున్న వ్యక్తులు న్యాయవాదులను నియమించుకొనటానికి వీలులేదు.

అవినీతికి పాల్పడిన ప్రభుత్వాధికారులను శిక్షించటానికి ఉద్దేశించబడిన కొన్ని నిబంధనలను కూడా సైనిక ప్రభుత్వం నేడు ప్రకటించినది.

ఈ నిబంధనల ప్రకారం పాకిస్తాన్ ప్రభుత్వాధికారులందరూ తమ స్థిర, చరాస్తులన్నింటినీ ముందుగా బైటపెట్టవలసి వుంటుంది. అవినీతికి ప్రాబల్యమున్నట్టు రుజువైన పక్షంలో అధికారి ఆస్తిపాస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకొనటమే గాక 14 సంవత్సరాల వరకు కఠిన శిక్ష విధించవచ్చు.

పౌర సౌకర్యాల అభివృద్ధికి తీవ్ర కృషి

నగర కార్పొరేషన్ 14 రోజుల కార్యక్రమం

హైదరాబాద్, జనవరి 7

పౌర సౌకర్యాల అభివృద్ధికి తీవ్రంగా కృషి చేయడానికి గాను నగర మున్సిపల్ కార్పొరేషన్ వారు 14రోజుల విస్తృత కార్యక్రమాన్ని తయారు చేశారు.

మున్సిపల్ అధికారులు, ప్రజలు నుంచి ఊరేగింపు తీయబడుతుంది. ఈ కలిసి ఈ కార్యక్రమాన్ని జనవరి 10 ఊరేగింపు ముఖ్య ప్రాంతాల గుండా నుంచి 26 వరకు కొనసాగిస్తారు. నడుమ నిజామ్ కాలేజి మైదానంవరకు వెడుతుంది. అక్కడ గవర్నరు అధ్యక్షతన బహిరంగ సభ జరుగుతుంది.

ఈఉత్సవాలలో ప్రజలుశ్రద్ధాసక్తులు కలిగించడానికి గాను వివిధ ప్రాంతాల మధ్య ఆటల పోటీలు యేర్పాటు చేయబడుతున్నవి. కబడ్డీ, బ్యాడ్‌మింటన్‌లలో టోర్నమెంట్లు జరుగుతవి. శిశు ప్రదర్శనము, శరీరసౌష్టవంలో పోటీలు గూడా నగరమంతటా ఏర్పాటు చేయబడుతున్నది శిశుప్రదర్శనలు జనవరి 25 న వివిధ శిశు సంక్షేమ కేంద్రాలలో జరుగుతవి. కబడ్డీ, బ్యాడ్‌మింటన్ టోర్నమెంట్లు 25వ తేదీ ఉదయం జరుగుతవి. ఇవిగాక కళాశాల విద్యార్థులకు లోకజ్ఞానంలో పోటీలు వివిధ కళాశాలల ప్రిన్సిపాల్సు సహకారంతో జనవరి 17 వ తేదీన జరుగుతవి. హోటళ్ళపోటీ, సంగీత నృత్యపోటీలను గూడా కార్పొరేషను జరుపదలుస్తున్నది. ఇవి 24,25 తేదీలలో సాయంత్రం పూట జరుగుతవి, అని మేయరు వివరించారు.

సూర్యాపేట తాలూకాలో విద్యార్థులకు స్కాలర్ షిప్పులు

గోరంట, జనవరి 2

సూర్యాపేట తాలూకాకు చెందిన 150 మాధ్యమిక ప్రాథమిక పాఠశాలలో సుమారు 220 బాలురకు 1500 రూపాయలు స్కాలర్ షిప్పుగా యిస్తున్నారని అధికారికంగా తెలుస్తున్నది. ఈ సందర్భంలో, వెనుకబడిన జాతుల వారికి, పేద విద్యార్థులకు, ఈ స్కాలర్ షిప్పు ధనం, ఆయా స్కూళ్లకు కేటాయించిన మొత్తాలు సద్వినియోగం గావించుటకు కృషి సల్పబడునని, విద్యాశాఖకు చెందిన అధికారులు తెలుపుచున్నారు.

ఆతపశక్తితో నడిచే క్రొత్తరకం రాట్నం

కలకత్తాలో ప్రదర్శన

కలకత్తా, జనవరి 7

ఆతపశక్తితో నూలు తీసే క్రొత్త రకపు రాట్నం నేడు ఇక్కడ బెంగాలు మంత్రులు మొదలైన ప్రముఖుల సమక్షాన ప్రదర్శించబడింది.

చక్రం తిప్పడానికి, నూలు తీయడానికి మనిషి అవసరం లేదనీ, సర్వమూ ఆతపశక్తితోనే జరిగిపోతుందనీ ఈకొత్త రకపు రాట్నాన్ని కనిపెట్టిన శ్రీ నిరేంద్ర నారాయణ్ ఛౌదరీ అన్నారు. ఆతపశక్తితో నూలు తీసే యంత్రం ఇంతవరకు భారత దేశంలో కనుగొనబడలేదని గూడా ఆయన అన్నారు.

శ్రీ ఛౌదరీ అంతర్జాతీయ గ్రామ వ్యవస్థా పరిశోధన సంస్థ డైరెక్టరు "నీలి కా"ను ప్రత్యేకంగా పేడి చేసి సూర్య కిరణాల వైపు పెట్టినట్లయితే అది ఆతపశక్తిని గ్రహించి రాట్నాన్ని నడుపుతుంది. ఈ శక్తి 8 గంటలు పని చేస్తుంది. తరువాత తిరిగి దాన్ని శక్తితో పూరించవలసి ఉన్నది. అంబర్ చరఖా కంటె తక్కువ ఖర్చుతో దీన్ని నడపవచ్చు" అని శ్రీ ఛౌదరీ అన్నారు.

అర్ధ శతాబ్దానంతరం దృష్టి

ఉల్వర్ హాంప్టన్ (ఇంగ్లండ్) జనవరి 7

10 నెలల పసికందుగా ఉన్నప్పుడు దృష్టి కోల్పోయిన 52 ఏళ్ళ మనుష్యుడు ఆపరేషన్ తరువాత చూడగలుగుతున్నాడని నిన్న ఇక్కడ ప్రకటన జరిగింది.

ఉల్వన్ హాంప్టన్, మిడ్లాండ్స్ కాంటీల నేత్ర చికిత్సాలయంలో కంటి గ్రుడ్డు అమర్చే పెద్ద ఆపరేషను ఇతనికి జరిగింది. ఆపరేషన్ తరువాత బ్రాడ్‌ఫోర్డు అనే ఈతడు ఎన్నడూ చూడని తన భార్యనూ, ఇతర ప్రపంచాన్నీ చూచాడు.

అర్ధ శతాబ్దానంతరం ప్రపంచాన్ని చూడడం ఎలాగుంది? అని ప్రశ్నించగా "అద్భుతం! కారులూ, బస్సులూ వెడుతూ ఉండడం చూస్తూ ఉంటే యెంతైనా అద్భుతంగా ఉన్నది" అని ఆతడు సమాధానమిచ్చాడు "నాకుమళ్ళీ దృష్టివస్తుందని ఎన్నడూఅనుకోలేదు. కంటి వైద్యంలో ప్రపంచంలో ఎంత మంది దగ్గరకోసేను వెళ్ళినాను "నీకు దృష్టి రాదు" అని వారు నన్ను పంపివేశారు. అని బ్రాడ్ ఫోర్డు అన్నాడు.

సంక్షిప్త వార్తలు

జోహాన్స్‌బర్గ్, జనవరి 7

బెల్జియన్ కాంగో రాజధాని లియోపోల్డ్‌విల్లేలోని ఆఫ్రికన్ ప్రాంతంలో నేడు కూడా అల్లర్లు జరిగినట్టు వార్తలు వచ్చాయి.

* * *

కార్వార్, జనవరి 7

కార్వార్ కలెక్టర్ కార్యాలయం ముందు జరిగిన సరిపట్టు సత్యాగ్రహం సందర్భంలో ఎరుగురు కార్యకర్తలు అరెస్టయినారు.

* * *

బెల్గాం, జనవరి 7

మరాఠీ భాషా ప్రాంతాలను తమ రాష్ట్రంలో చేర్చాలని ఇక్కడ ఆందోళనలు సాగిస్తున్న 15 మంది మహిళా కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు.

* * *

లుసాకా (ఉత్తర రొడీషియా) జనవరి 7

లియోపోల్డ్‌విల్లే నగరంలో ఆఫ్రికన్లపై యూరపియన్ పోలీసులు అమానుష కృత్యాలను జరుపుతున్నందుకు జాంబియా ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ బెల్జియన్ కాంగో గవర్నర్ జనరల్‌కు ఒక టెలిగ్రాం ద్వారా ఆక్షేపణ తెలియజేసినది.

* * *

స్వాఫ్‌హామ్, (ఇంగ్లాండ్) జనవరి 6

ఈస్టరన్ ఇంగ్లాండ్‌లోని మిలిటరీ రాకెట్ స్థావరం వద్ద ప్రదర్శనలు విరమించటానికి నిరాకరించిన 23 మందిని అరెస్టు చేయవలసింగా ఇక్కడ మేజిస్ట్రేట్ ఉత్తర్వులను జారీచేశారు.

* * *

అమృతసర్, జనవరి 7

భారత, పాకిస్తాన్ అధికారులు నేడిక్కడ సమావేశమై సరిహద్దులను దాటి వచ్చిన పశువులను ఎవరివి వారికి అప్పగించుకొనటానికి అంగీకరించారు.

* * *

కరాచీ, జనవరి 7

కరాచీ కోటీశ్వరుడు సేఠ్ మోతా దాస్‌ను, ఆయన కుమారులను మరి 14 రోజులు నిర్బంధంలో ఉంచటానికి సైనిక న్యాయస్థానం ఉత్తర్వులను జారీ చేసినది.

* * *

రాబత్, జనవరి 7

జోర్డాన్ రాజు మహమ్మద్ విజ్ఞప్తిని పురస్కరించుకొని ఉత్తర రాష్ట్రాలలోని 5 వేల మంది కొండజాతీయులు ఆయుధాలను త్యజించి అధికారులకు లోబడ్డారు.

* * *

జమ్మూ, జనవరి 7

ఢిల్లీ నుంచి వెలువడే "టైమ్స్ ఆఫ్ ఇండియా" పత్రికపై కోర్టు ధిక్కార నేరం మోపాలని షేక్ అబ్దుల్లా పెట్టుకొన్న దరఖాస్తును కాశ్మీర్ హైకోర్టు కొట్టివేసి ది.

* * *

రంగూన్, జనవరి 7

రంగూన్-మాండలే మార్గంలో ఒక రైలును ప్రేల్చివేయటానికి బర్మా తిరుగుబాటు వర్గాలు విఫల ప్రయత్నం చేశాయి. అయితే ఈ ప్రయత్న ఫలితంగా ఒక బ్రిడ్జికూలిపోవటం, రైలు మార్గం కొంత విచ్ఛిన్నం కావటం జరిగినది.

* * *

లియోపోల్డ్‌విల్లే, జనవరి 6

గత ఆది, సోమవారాలలో జరిగిన అల్లర్ల సందర్భంలో దాదాపు 300 మంది ఆఫ్రికన్లు అరెస్టయినట్టు తెలుస్తున్నది.

○ ○ ○

వాషింగ్టన్, జనవరి 6

అమెరికా పర్యటిస్తున్న సోవియట్ ఉపప్రధాని శ్రీ అనాస్ట్స్ మికోయాన్ నేడు ఉపాధ్యక్షుడు శ్రీ రిచర్డ్ నిక్సన్‌తో రెండు గంటలసేపు సమావేశమైనారు.

○ ○ ○

వాండర్‌బర్గ్, కాలిఫోర్నియా, జనవరి 7

మరికొద్ది రోజులలో పసిఫిక్ తీర ప్రాంతం నుంచి అమెరికా 1330 పౌండ్ల బరువుగల ఉపగ్రహాన్ని ప్రయోగిస్తుంది.

* * *

బాగ్దాద్, జనవరి 6

ఇరాక్ సైన్యానికి నవీన ఆయుధాలు సమకూర్చేయ బడుతున్నట్టు సైనిక నిబంధి కళాశాల అధికారి ఒకరు నేడు ఇక్కడ వెల్లడించారు.

○ ○ ○

క్లీవ్‌లాండ్, టోహియో, జనవరి 7

సోవియట్ ఉపప్రధాని శ్రీ మికోయాన్ తన పర్యటన సందర్భంగా ఇక్కడ విమానాశ్రయంలో దిగినప్పుడు యూరపియన్ కాండిషీకులు పెద్దపెట్టున ఆయనకు వ్యతిరేక ప్రదర్శన లిచ్చారు. ప్రదర్శకులను అదుపులో పెట్టడానికి పోలీసులు బ్రహ్మ ప్రయత్నం చేశారు.

* * *

రాబత్, మొరాక్కో, జనవరి 6

అట్లాస్ పర్వత శ్రేణిలోని తిరుగుబాటు అడవిజాతులను అణిచివేయటానికి జోర్డాన్ సైన్యాలు కొన్ని నేడు అక్కడకు పంపబడినవి.

○ ○ ○

పారిస్, జనవరి 7

ఫ్రాన్స్, గినీదేశాల ఆర్థిక ఒప్పందంపై నేడు సంతకాలు జరిగాయి.

గోరఖ్‌పూర్, జనవరి 7

ఉరుకు తప్పుతిరాల సమ్మె సందర్భంగా ఖాజీలా గ్రామంలో గుమికూడిన ప్రజలను చెదరగొట్టటానికి పోలీసులు కాల్పులు జరపగా ఫలితంగా ఒకరు మరణించారు. 14 మంది గాయపడ్డారు.

* * *

న్యూఢిల్లీ, జనవరి 7

ప్రఖ్యాత నీగ్రో నాయకుడు పాల్ రాబ్సన్ ఈ నెల 13 వ తేదీన ఇక్కడకు వస్తారు.

సివిల్ సర్జన్ ఉస్మానియా ఆసుపత్రి

డాక్టర్ జి. పి. రామయ్య ఎం. బి. ఎఫ్. ఆర్. సి. ఎస్. (లండన

కావలెను

ఆంధ్రప్రదేశ్ పాఠ్యగ్రంథ ముద్రణాలయం, హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వ్యాపార సంస్థ

హైదరాబాదులోని ఆంధ్ర ప్రదేశ్ పాఠ్యగ్రంథ ముద్రణాలయములో దిగువ పేర్కొన్న తాత్కాలిక పదవులకొరకు, ముద్రణాలయం సూపరింటెండెంటుచే దరఖాస్తులు కోరబడుచున్నవి. ఆయా పదవుల జీతపు స్కేళ్లు వాటి కెదురుగా నుదహరింప బడినవి. ప్రస్తుతం అమల్లో గల నిబంధనల మేరకు మామూలు అలవెన్సులు కూడా ఉండాయి.

పదవుల సంఖ్య

1. సీనియర్ రీడరు స్కేలు 90–5–130–10–150 1
యోగ్యతలు:- అభ్యర్థి తెనుగు అభిమాన భాషగా ఆమోదింపబడిన ఏ విశ్వ విద్యాలయము నుండి అయినా పట్టభద్రుడై యుండవలెను. ఏదైనా ముద్రణ సంస్థలో రీడింగ్‌లో అనుభవమున్న వారికి, టైపుల ముఖములు, సైజులు, లే అవుట్, బుక్ ఇంపోజిషన్ మొదలగునవి తెలిసినవారికి ప్రాధాన్యము యివ్వబడును.
గమనిక:- ఎన్నికైన అభ్యర్థి, నిర్ణీత కాలములో ప్రూఫ్ రీడింగ్‌లో ప్రభుత్వ హైయర్ గ్రేడు సాంకేతిక పరీక్షలో ఉత్తీర్ణుడు కావలెను.
2. కాపీ–హోల్డర్–స్కేలు 35-2-55-1-65 1
యోగ్యతలు:- తెలుగులో మంచిమార్కులతో యస్.యస్.యల్.సి. లేక తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణుడై యుండవలెను.
3. కంపోజిటర్లు:- స్కేలు 40-2-60-3-75 6
యోగ్యతలు:- 1. తెలుగు, ఇంగ్లీషులో, డిస్ట్రిబ్యూషన్‌తో సహా గంటకు 1200 ఎన్స వేగముతో పనిచేయగలిగి యుండవలెను.
2. అన్ని రకాల మేక్ అప్, ఇంపోజింగ్ డిస్ప్లేపనులలో ప్రత్యక్ష అనుభవము గలిగి యుండి టైప్ ముఖములు తెలిసియుండ వలెను. 3వ ఫారంలో ఉత్తీర్ణులైన వారికి ప్రాధాన్యము యివ్వబడును.
4. మెషిన్ మేన్–స్కేలు 70-4-110 1
యోగ్యతలు:– అ. ముద్రణలో డిప్లొమా పొందియుండవలెను.
ఆ. అన్ని రకముల ఆటోమేటిక్ వెటల్ ప్రెస్ ముద్రణ యంత్రములను నిరంతరముగా నడుపుట, నిర్వహించుట, పర్యవేక్షించుటకు తగు సామర్థ్యం కలిగి యుండవలెను.
ఇ. బహువర్ణముద్రణ పూర్తిగా తెలిసియుండవలెను. రెడీ, సిలండర్, డ్రస్సింగ్ వగైరా తెలిసియుండవలెను.
ఈ. 5 సంవత్సరముల ప్రత్యక్ష అనుభవముండవలెను.
5. సీనియర్ మెషిన్ మైండర్లు–స్కేలు 40-2-60-1-70 6
యోగ్యతలు:– అ. అన్నిరకముల ఆటోమేటిక్ కటింగ్ యంత్రములను స్వయంగా నడపు సామర్థ్యము కలిగి గంటకు 1000 గ్రంథములు తయారుచేయు శక్తి యుండవలెను.
ఆ. కాగితం సైజులు, మార్జిన్లు, వివిధరకాల బైండింగ్ పనులు తెలిసి యుండవలెను.
6. సీనియర్ మెషిన్ మైండర్లు:- స్కేలు: 40-2-50-1-70 10
లెటర్ ప్రెస్ విభాగం
యోగ్యతలు:– అ. అన్ని తరహా లెటర్ ప్రెస్ ముద్రణ యంత్రములను ఆటోమేటిక్ ఫీడర్లతో స్వయముగా నడుపు సామర్థ్యం కల్గి యుండవలెను.
ఆ. వివిధ రంగుల బ్లాక్ ముద్రణ, మేక్‌రెడీ తెలిసియుండవలెను.
ఇ. విద్యుచ్ఛక్తితో నడిచే యంత్రాల మీద కనీసం గంటకు సగటున 2000 యింప్రెషన్లు యివ్వగలిగి యుండవలెను.
7. సీనియర్ మెషిన్ మైండర్లు
—ఫోల్డింగ్ యంత్ర విభాగం—
స్కేలు:– 40–2–60–1–70 4
యోగ్యతలు:–అ. పూర్తిఆటోమేటిక్ లేక కొంత వరకు ఆటోమేటిక్ యంత్రాల సహా అన్ని రకాల ఫోల్డింగ్ యంత్రములను నడిపి, నిర్వహించు శక్తి యుండవలెను.
ఆ. గంటకు 2000 కాగితములను 4 మడతలు వేసి తయారు చేయగలిగి యుండవలెను.
ఇ. అన్ని రకాల ఫోల్డింగ్ పద్ధతులు, పేపరు సైజులు, మార్జిన్లు తెలిసి యుండవలెను.
ఈ. లెడ్జర్ బైండింగ్ సహా బైండింగ్ పనిలో సాధారణ పరిజ్ఞానము వుండవలెను.
8. గ్యాలీప్రెస్ మెషిన్ మైండర్లు
స్కేలు:- 35–2–45–1–55 2
యోగ్యతలు:– పూర్తిపులుతీయు యంత్రములమీద పనిచేయు శక్తి యుండవలెను. సరియైన మార్జిన్లతో అందమైన పూర్తిపులు తీయునేర్పు కలిగి యుండవలెను.
9. సీనియర్ మెషిన్ మైండర్లు
—వైర్ స్టిచింగ్, బుక్ సూయింగ్ విభాగం—
స్కేలు:– 40–2–60–1–70 6
యోగ్యతలు:- అ. అన్ని రకముల ఆటోమేటిక్ వైర్ స్టిచింగ్, బుక్ సూయింగ్ యంత్రములను-సింగిల్, డబుల్ హెడ్ వైర్ స్టిచర్లు సహా-నడుపు నేర్పు కలిగి యుండవలెను.
ఆ. రెండు కుట్లుగల పుస్తకములు గంటకు 1000 కట్టకలిగి యుండవలెను.
ఇ. పేపరు సైజులు, మార్జిన్లు, బైండింగ్ రీతులు, సిగ్నేచర్లు తెలిసి యుండవలెను.
ఈ. కుట్టు తీగ, దారము వగైరాల తరహాలు, గేజులు తెలిసి యుండవలెను.
10. జూనియర్ మెషిన్ మైండర్లు
—కటింగ్ యంత్రవిభాగం—
స్కేలు:- 35–2–45–1–55 6
యోగ్యతలు:- అ. విద్యుచ్ఛక్తితో నడిచే అన్నిరకాల కటింగ్ యంత్రములను స్వయంగా నడుపుట తెలిసి యుండవలెను.
ఆ. పేపరు సైజులు, మార్జిన్లు వగైరా, బైండింగ్ విధానాలు తెలిసి యుండవలెను.
11. జూనియర్ మెషిన్ మైండర్లు
—లెటర్ ప్రెస్ విభాగం—
స్కేలు:– 35–2–45–1–55 11
యోగ్యతలు:– 6 లో అ.
ఆ. మేక్ రెడీ తెలిసి యుండవలెను.
ఇ.6 లో ఇ
12. జూనియర్ మెషిన్ మైండర్లు
—ఫోల్డింగ్ యంత్ర విభాగం—
స్కేలు:– 35–2–45–1–55 4
యోగ్యతలు:- కొంత భాగం ఆటోమేటిక్‌గా వుండే అన్నిరకాల ఫోల్డింగ్ యంత్రాలను నడుపుట తెలిసియుండి, పేపరు సైజులు, మార్జిన్లు, బైండింగ్ పనులు తెలిసి యుండవలెను.
13. జూనియర్ మెషిన్ మైండర్లు
—వైర్ స్టిచింగ్ విభాగం—
స్కేలు:– 35–2–45–1–55 4
యోగ్యతలు:– అ. అన్నిరకాల ఆటోమేటిక్ వైర్ స్టిచింగ్ యంత్రాలను సింగిల్ హెడ్ డబుల్ హెడ్ యంత్రాల సహా-నడుపుట తెలిసి యుండవలెను. ఆ. పేపరు సైజులు, మార్జిన్లు, బైండింగ్ రీతులు తెలిసి యుండవలెను.
14. మెషిన్ అటెండెంట్లు, స్కేలు 24-1-32-1/2-35 15
యోగ్యతలు:– ఆటోమేటిక్ ఫోల్డింగ్, కటింగ్, వైర్ స్టిచింగ్ యంత్రములు పనిచేయు తీరులు తెలిసి యుండవలెను.
15, సీనియర్ బైండర్లు, స్కేలు:- 35-2-45-1-55 6
జూనియర్ బైండర్లు, స్కేలు:– 30-2-40-1-55 6
యోగ్యతలు:- 3వ ఫారం ఉత్తీర్ణులైన వారికి ప్రాధాన్యము యివ్వబడును.
అనుభవం:– ప్రోగుచేయుట, అతికించుట, కాలాటింగ్, దూర్చుట మొదలగు బైండింగ్‌కు సంబంధించిన వివిధ పనులలో ప్రత్యక్ష అనుభవముండి, బైండింగ్ గిల్డింగ్ విధానాలు తెలిసి యుండ వలెను.
పేపరు సైజులు, మార్జిన్లు, సిగ్నేచర్లును గురించి తెలిసియుండవలెను.
16. కౌంటర్లు, స్కేలు:- 24-1-32-1/2-35 6
యోగ్యతలు:- 3వ ఫారంలో ఉత్తీర్ణులై యుండవలెను.
అనుభవము:- సంఖ్యలు బాగా తెలిసి యుండవలెను. వేగముగా లెక్క పెట్టగలిగి యుండవలెను.
17. సీనియర్ ఎలెక్ట్రీషియన్, స్కేలు:-70-4-110 1
యోగ్యతలు:- అ. ఆమోదించబడిన సంస్థ నుండి ఎలెక్ట్రికల్ యింజనీరింగ్‌లో డిప్లొమా పొంది యుండవలెను.
ఆ. ఎ. సి. మరియు డి. సి. జనరేటర్లతో పవర్ హౌస్ నిర్వహించ గలిగి యుండవలెను.
ఇ. ఆర్మేచర్, కాయిల్ వైండింగ్ విషయములు తెలిసి, ఎలెక్ట్రికల్ మోటార్లను నిర్వహించుట, అన్ని యంత్రములకు విద్యుచ్ఛక్తి సర్దుబాట్లు చేయుటకు సామర్థ్యం కలిగి యుండవలెను.
18. వైర్‌మెన్, స్కేలు:- 35–2–55–1–65 1
యోగ్యతలు:–ప్రభుత్వ చీఫ్ విద్యుచ్ఛక్తి ఇనస్పెక్టరు జారీ చేసిన వైర్‌మన్ సర్టిఫికెట్ పొంది యుండవలెను.
19. జూనియర్ మెకానిక్. స్కేలు:- 35–2–55–1–65 1
యోగ్యతలు:- క్వాలిఫైడ్ మెకానిక్ అయి వుండవలెను. ముఖ్యముగా ముద్రణాలయంలో వాడే వివిధ యంత్రములు పని చేయు విధానము తెలిసి యుండుట మంచిది.
20. అసిస్టెంట్ టైప్ కీపర్. స్కేలు:- 30–2–40–1–50 1
యోగ్యతలు:- యస్. యస్. యల్. సి.లో లేక తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణుడై యుండవలెను. పంచింగ్ గడియారమును నడిపి నిర్వహించు నేర్పు కలిగి యుండవలెను,

పైన పేర్కొన్న ఏ పదవులకైనా దరఖాస్తు చేయు అభ్యర్థులు 1-7-1959 నాటికి 30 సంవత్సరములకు మించిన వయస్సు కలిగి యుండరాదు. ఆయా రంగములలో ప్రత్యక్షానుభవం వుండి, అధిక విద్యాయోగ్యతలు కలిగిన వారికి ప్రాధాన్య మివ్వబడును. ఒకటి కంటె ఎక్కువ పదవులకు అభ్యర్థి దరఖాస్తు చేయదలచిన యడల, ప్రతి పదవికి విడివిడిగా దరఖాస్తులు పంపవలెను. పైగా ఏ యితర పదవులకు కూడా దరఖాస్తు చేసినాడో వాటిని ప్రతి దరఖాస్తులో ఉదహరించవలెను. పిలుపు వచ్చిన యడల అభ్యర్థులు తమ స్వంత ఖర్చులపై హైదరాబాదులో యింటర్వ్యూకువోజరు కావలెను. యింటర్వ్యూ సమయంలో వయస్సు, యోగ్యతలు, అనుభవం మొదలగు వానికి ఋజువులు చూపవలెను. దరఖాస్తులు చేతితో వ్రాసి పంపవచ్చును. లేక టైపు చేయించి పంపవచ్చును. దరఖాస్తు పై భాగంలో హైదరాబాదు ఆంధ్రప్రదేశ్ పాఠ్యగ్రంథ ముద్రణాలయంలో.....పదవి కొరకు దరఖాస్తు"అని స్పష్టముగా ఏ పదవి కొరకు దరఖాస్తు చేయబడినదో తెలుపవలెను.

దరఖాస్తు చేసిన పదవి, వయస్సు, యోగ్యతలు, అనుభవం వగైరా వివరాలు గల దరఖాస్తులు దిగువ సంతకం చేసిన అధికారికి — అధికారహోదా చిరునామాతో 1959జనవరి 15వ తేదీగాని, తత్పూర్వముగానీ చేరునట్లు పంపవలెను.

లోగడనే ప్రభుత్వశాఖలలో పనిచేయుచున్న వారు తమతమ శాఖాధిపతుల ద్వారా దరఖాస్తులు పంపవలెను. ఈ ఉద్యోగుల విషయములో వయస్సు వగైరా నిబంధనలు సడలింపబడును అవకాశమున్నది.

6-1-59 సం. సూపరింటెండెంట్

అభ్యుదయ యువక సమితి వార్షికోత్సవం

హైదరాబాద్, జనవరి 7

అభ్యుదయ యువక సమితి ప్రథమ వార్షికోత్సవం ఈ నెల 5వ తేదీన ముషీరాబాద్‌లో జరుగనున్నది.

ఉత్సవానికి శ్రీ ఆచార్య పి. వి. రాజగోపాల్ (ఉస్మానియా విశ్వవిద్యాలయ రాజకీయ శాస్త్ర శాఖాధిపతి) అధ్యక్షత వహించారు.

స్వాగతోపన్యాసం ముగిసిన తర్వాత సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ కె. యాదవరెడ్డిగారు తమ వార్షిక నివేదికను చదివి వినిపించారు. నివేదిక విశేషాలివి:

"దేశానికి వెన్నెముక అయిన యువక శక్తిని సమీకరించి వివిధ రంగాల్లో అభ్యుదయం సాధించడానికి ఈ సమితి ప్రయత్నిస్తున్నది. ఈ ప్రాంతాల్లోనున్న యువకులను ప్రగతి పథంలోకి తీసుకెళ్లు తున్నది. గడిచిన సంవత్సరంలో సమితి ఒక గ్రంథాలయాన్ని, పఠనాలయాన్ని స్థాపించింది. యువకులకు సాయం సమయములో వివిధ ఆటలు ఏర్పాటు చేసింది, సాహిత్యకంగా ఈ యేడు సమితిలో నలుగురైదుగురు కథకులు, కవులు ఉద్భవించారు."

అభ్యుదయ కవి శ్రీ దాశరథిగారు ప్రసంగిస్తూ ఇలా అన్నారు:

"దేశంలో పాతిక యేండ్లనుండి పని చేసే సంస్థలు వున్నాయి. అన్నిరంగాల్లో సర్వతోముఖాభివృద్ధి జరగాలంటే ప్రతివారు తమ తమ రంగాల్లో తగిన కృషి చేస్తుండాలి. వ్యష్టికై కాకుండా సమిష్టికై పాటు పడాలి. శాంతికి అశాంతికి ఉల్లిపొర అంత భేదం. మనిషిరాక్షసిగాను, దేవతగాను మారవచ్చు స్వార్థం మానుకుంటే భూమిస్వర్గం ఔతుంది.

"అభ్యుదయ కాముకులు గతం మరచి ముందుకు సాగాలనుకుంటారు. గతం బూడిదగంప అని అంటారు. కాని గతమే మనకి పాఠం నేర్పుతుంది. చరిత్రానుగతంగావస్తున్న అలవాట్లుమనపై ముద్ర వేస్తున్నప్పటికీ కూడా రాజకీయాల, మత సిద్ధాంతాల రభసల్లో పడకుండా పరస్పర సహాయసహకారాలకి, సమిష్టి అభ్యుదయానికి ఇలాంటి సంఘాలు మరింత కృషి చేయాలి.

"కళ, కవిత్వం మానవులను సన్నిహితులుగా చేస్తుంది. ఆనాడు వాల్మీకి చేసిన కృషి నేడు సామాన్య రచయిత చేయడానికి ముందుకురావాలి. కళా సృష్టి, కళాభిమానానికై పాటుపడాలి"

ఆ తదుపరి నిజాం కాలేజి తత్వశాస్త్ర ఉపన్యాసకులు శ్రీ ఆలమ్ కుద్ మీర్‌గారు హిందుస్తానీలో మాట్లాడుతూ ఇలాఅన్నారు: "భాషలను గురించిజగడాలాడుతుంటే లాభంలేదు. అన్ని భాషలు సమన్వయం కుదుర్చుకోవాలి. ప్రపంచంలో నియంతృత్వంతన వేయినోళ్ళు చాచుకొని ఎన్నో దేశాలను మింగివేస్తున్న ఈ తరుణంలో మనదేశం ప్రజాస్వామ్యాన్ని సుస్థిరంగా నిలబెట్టుకోడానికి అహర్నిశలు కృషి చేయాలి.

"కొన్ని యేండ్లల్లో చైనా, రష్యా సాధించిన విజయపరంపరలను మనదేశం మరింత త్వరపడి సాధించుకోవాలి. యువకులు తమ శక్తిని దుర్వినియోగపర్చుకోకుండా ఇలాంటి అభ్యుదయ యువక సమితుల ద్వారా తమ శక్తులను సద్వినియోగ పర్చుకోవాలి."

డా. దివాకర్ల వెంకటావధానిగారు "తెలుగుభాష విశేషం" అనే విషయంపై ఉపన్యసించారు. తెలుగు భాష ఎంత మృదుమధురమైనదో, అది ఇతర భాషలకంటే తన ప్రత్యేకతను ఎలా నిలుపుకుందో, "ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్" అనే పేరు ఎందుకు పొందిందో ఆయన వివరించారు.

శ్రీ ఆచార్య పి. వి. రాజగోపాల్‌గారు తమ ధారా ప్రవాహక ఆంగ్ల భాషలో ప్రసంగిస్తూ తెలుగు తియ్యదనాన్ని మెచ్చుకున్నారు. తరుకూడా త్వరలో తెలుగులో మధురంగా మాట్లాడ నేర్చుకో కలుగుతానని ఆశభావం వెలిబుచ్చారు. తమ మనోధోరణ్యాసంలో జాతీయ, అంతర్జాతీయ స్థితిగతులను సమీక్షించారు.

రాజధాని వార్తలు

హైదరాబాద్, జనవరి 7

కలకత్తాలో దివంగతురాలైన శ్రీమతి సరోజినీదేవి కుమార్తె శ్రీమతి పద్మజా నాయుడు స్మృతిని గౌరవించడానికి గాను న్యూమెమోరియల్ చేస్ నేడు యూనివేయబడింది. ఈ కేస్ నాయుడు బహుమానానికి పోటీ "గోల్డెన్ థ్రెష్ హోల్డ్"లో ఉన్నదని పాఠకులకు తెలిసి వున్నది. శ్రీమతి రీలామణి మరణానికి వ్యయంగా సంతాప సానుభూతులు తెలుపడానికిగాను హోటల్ యజమాని శ్రీ సీతారామారావ్‌గారు నేడు కలకత్తాకు బయలుదేరి వెళ్ళినారు.

○ ○ ○

హైదరాబాద్, జనవరి 8

ఆంధ్ర ప్రదేశ్ ముద్రాపకుల సంఘం సర్వసభ్య సమావేశం ఈ నెల 25 వ తేదీన జరుగుతుంది.

○ ○ ○

హైదరాబాద్, జనవరి 7

సాంకేతిక సంబంధమైన విషయాలపై ఉత్తమ వ్యాసాలు పంపినందుకు గాను భారత రోజ్ కాంగ్రెస్ 23 వ సమావేశంలో శ్రీ ఎస్.ఆర్. మెహరా, డాక్టర్ పెంక్. ఎల్. ఉప్పల్‌గారలకు బంగారు పతకాలు బహూకరించబడినవి.

* * *

రాష్ట్రంలో జాతీయ పొదుపు పక్షం జనవరి 16వ తేదీన ప్రారంభమవుతుంది. ఆనాడు సాయంత్రం 7-15 గంటలకు గవర్నరు శ్రీ భీమ్‌సేన్ సచార్ ఈ పక్షాన్ని ప్రారంభిస్తూ రేడియో ప్రసంగం చేస్తారు.

హైదరాబాద్, జనవరి 8

కుర్మగూడెం ఎరుకల సంఘం ఎన్నికలు ఈనెల 1వ తేదీన శ్రీ ఎమ్. గోపాలకృష్ణగారి అధ్యక్షాన జరిగినవి. నూతన సంవత్సరానికి అధ్యక్షుడుగా శ్రీ పోతనాథం, కార్యదర్శిగా శ్రీ పి. కిషన్ రావు, కోశాధికారిగా శ్రీ ముత్యాలస్వామి, గ్రంథాలయ కార్యదర్శిగా శ్రీ బి. రమేష్ ఎన్నికైనారు.

రేడియో

శనివారం, జనవరి 10, 1959

హైదరాబాద్

ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్ (స్టుడియో రికార్డింగ్) 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తిసంజని 7-00 తెలుగున వార్తలు 7-15 జూలూరి అరుంధతి (విజయవాడనుండి రికార్డు) 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 పాలవెల్లి (చిన్నపిల్లల కార్యక్రమము) (విజయవాడ నుండి రికార్డు) 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 వనితావాణి (విజయవాడ నుండి రికార్డు) 1-00 కార్మికుల కార్యక్రమము 1-30 లలిత సంగీత గ్రామఫోన్ రికార్డు) 1-50 తెలుగున వార్తలు 2-00 వయొలిన్: నిలయ విద్వాంసుడు 2-10 ఉర్దూలో వార్తలు 2-20 బాలవినోదం (పిల్లల కార్యక్రమము) బహుమంచిది: నాటిక 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 నగరవాణి 7-00 తెలుగున వార్తలు 7-15 ప్రస్థానత్రయీ: భగవద్గీతా:ప్రసంగము (హిందీ, 7-30 ప్రాచీన కావ్యాలలో క్షేత్రమాహాత్మ్యము: కాళహస్తి, ప్రసంగము: కె. రామకోటిశాస్త్రి 7-40 ప్రసంగము (ఉర్దూ) 7-50 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 8-00 చేతికళలు (ప్రసంగం) 8-15 శంకర్: సితార్ 8-30 రేడియో వార్తావాహిని 8-40 విరామ సంగీతము 8-45 సుగమ్ సంగీత్ (స్టూడియో రికార్డింగ్) ఆశాభోంసలే: లతా మంగేశ్‌కర్ 9-00ఆంగ్లమునవార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

బి

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 9-00 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె 2-10 వయొలిన్: నిలయ విద్వాంసుడు 2-20 హైదరాబాద్ ఎ వలె 3-00 వాతావరణ సూచన, ప్రసారస మాప్తి.

60.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 హైదరాబాద్ ఎ వలె 7-40 భక్తిగీతావళి: కె. శాంత, జి. జానకీదేవి, ఎ. మృణాళిని (స్టూడియో రికార్డింగ్) 7-50 హైదరాబాద్ ఎ వలె 9-15 హాస్యవల్లరి (విజయవాడనుండి రికార్డు) 9-30 హైదరాబాద్ ఎ వలె 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభోదయం 6-35 ప్రసారకులకి 6-40 భక్తిసంజని 7-00 తెలుగున వార్తలు 7-15 జూలూరి అరుంధతి 7-45 సంగీత శిక్షణ (హైదరాబాద్ నుండి రికార్డు) 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 పాలవెల్లి (చిన్న పిల్లల కార్యక్రమము)9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 వనితావాణి 1-00కార్మికుల కార్యక్రమము(హైదరాబాద్ నుండి రికార్డు) 1-30 భజన్ (గ్రామఫోన్ రికార్డ్) 1-50 తెలుగున వార్తలు 2-00 వాద్య సంగీతము (గ్రామఫోన్ రికార్డ్) వేదారణ్యం జి. వేదమూర్తిపిళ్ళై: నాదస్వరం, మైసూర్ టి. చౌడయ్య: వయొలిన్ 2-20 బాలవినోదం (హైదరాబాద్ నుండి రికార్డు) 3-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ప్రాచీన కావ్యాలలో క్షేత్రమాహాత్మ్యము: కాళహస్తి (ప్రసంగము) (హైదరాబాద్ నుండి రికార్డు) 7-40 ఫిల్మ్ సంగీతము 8-00 జూలూరి అరుంధతి 8-30 రేడియో వార్తావాహిని 8-40 సుగమ్ సంగీత్ గ్రామఫోన్ రికార్డులు 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 హాస్యవల్లరి,ముద్దుపిలుపు: నాటిక 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

అమెరికా గుర్తింపు

వాషింగ్‌టన్, జనవరి 8

క్యూబాలో పర్వడిన నూతన ప్రభుత్వాన్ని గుర్తించాలని నిర్ణయించినట్టు అమెరికా నేడు ప్రకటించినది.

వాషింగ్టన్, జనవరి 7

ఇరాన్ అభివృద్ధి కార్యక్రమాలకు అమెరికా 50 లక్షల డాలర్లు సహాయం చేయటానికి సంబంధించిన ఒప్పందంపై నేడు సంతకాలు జరిగాయి.

తెలంగాణాలో మంత్రి శ్రీ సంజీవయ్య పర్యటన

హైదరాబాద్, జనవరి 7

కార్మిక, స్థానిక స్వపరిపాలన శాఖల మంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు జనవరి 16వ తేదీన ఇర్కుడి నుండి ఖమ్మం వెళ్ళి మరునాడు కలెక్టరు మొదలైన జిల్లా అధికారులతో సంప్రదింపులు జరుపుతారు. జనవరి 18వ తేదీన వరంగల్‌లో వరంగల్ జిల్లా కలెక్టరు మొదలగు అధికారులతో జిల్లాకు సంబంధించిన విషయాలను గూర్చి చర్చలు జరుపుతారు జనవరి 18వ తేదీ రాత్రి వారు నగరానికి తిరిగి వస్తారు.

ధరపటములు

కొత్తూరు సీతయ్య గుప్త దుకాణం

ఉస్మాన్‌గంజ్, హైదరాబాద్.
బుధవారం 7-1-59

సన్న బియ్యం	65-0-0	72-8-0
,, ,, కొ॥	53-0-0	55-0-0
దొడ్డు బియ్యం	48-0-0	49-8-0
,, పా॥	58-0-0	60-0-0
బియ్యం అక్కుళ్లు	50-0-0	51-8-0
,, పా॥	62-8-0	64-0-0
19 నెం. బియ్యం	51-0-0	52-0-0
తెల్ల జొన్నలు	39-8-0	41-0-0
పచ్చ ,,	30-0-0	32-0-0
పసుపు	48-0-0	62-0-0
కందులు	61-0-0	65-12-0
ఎర్ర కందులు చి॥	56-11-0	
పెసలు	52-0-0	62-0-0
మినుములు	52-0-0	53-0-0
శనగలు	70-0-0	73-0-0
ఉలవలు	28-14-0	
నల్లెము	36-0-0	43-12-0
మిర్చి	104-0-0	190-0-0
చింతపండు	63-0-0	73-0-0
		75-0-0
ఉల్లిగడ్డ	18-0-0	22-0-0
గోధుమలు	85-0-0	90-0-0
కుసుమలు	48-0-0	52-0-0
నువ్వులు	99-0-0	106-0-0
ఇలాతిపలుకు పె॥	74-0-0	—
ఆముదాలు	55-0-0	56-10-0
పత్తిగింజలు	35-0-0	37-8-0
నూనె 12 సే॥	14-12-0	—
కందిపప్పు పె॥	88-0-0	96-0-0
కందిపప్పు చి॥	85-0-0	86-0-0
మినపపప్పు	85-0-0	86-0-0
పెసరపప్పు	69-0-0	70-0-0
శనగపప్పు	86-0-0	88-0-0
సిరశనగపప్పు	75-0-0	83-0-0
లంకపప్పు	73-0-0	74-0-0
ధనియాలు	45-0-0	78-12-0
యిలాతికాయ	55-0-0	—

వెండి, బంగారం

(దెబ్బడ భూమయ్య నారాయణ దుకాణం)

వెండి, బంగారం నగల వర్తకులు
సిద్ధిఅంబర్ బజార్, హైదరాబాద్.

తేజాపు బంగారం	114 25
కిసాన్ మార్క్ బిల్లలు	114-75
వెండి తు॥ 100 కి	193 00
వెండి తు॥ 1 కి	1-94
నవరసు	73 00

జెనీవా, జనవరి 7

భూగర్భ అణ్వస్త్ర ప్రయోగాలకు భూకంపాలకు తేడా కనుగొనటం కష్టమని నిరూపించే అమెరికన్ వైజ్ఞానిక బృందాన్ని పైచర్చలో పాల్గొనడానికి (అగ్రరాజ్యత్రయ సమావేశంలో)రష్యా నిరాకరించినది.

లాహోర్, జనవరి 7

లోగడ అరెస్టు చేయబడిన మాజీ మంత్రి శ్రీ చౌదరి అబ్దుల్ ఘఫూర్‌ను విడుదల చేయవలసిందిగా పశ్చిమ పాకిస్తాన్ హైకోర్టు నేడు ఉత్తర్వులను జారీచేసినది.

INTRODUCING

Havmor's

The richest ICE CREAM

30 సంవత్సరాలనుంచి భారతదేశంలో ఐస్‌క్రీమ్ తయారు చేయడంలో సిద్ధహస్తులు, బొంబాయిలో ప్రసిద్ధ "విజ్జియార్ ఐస్‌క్రీమ్" ఉత్పత్తిదార్లు ఇప్పుడు సికింద్రాబాద్, హైదరాబాద్ నగరాలలో "హవ్‌మోర్ ఐస్‌క్రీమ్" ను ప్రవేశపెడుతున్నారని సంతోషపూర్వకంగా ప్రకటిస్తున్నారు.

—: లభించు చోటు :—

ఐస్‌క్రీమ్ బార్ - అజంతాగేటు బయట

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనం,

హైదరాబాద్

మీరు ఒక్కరూపాయివల్ల

రు. 25,000, రు. 10,000 రు. 5,000 లేక మొత్తం రు. 85,000 విలువచేసే 185 బహుమతులలో ఒక దానిని గాని

సంపాదించవచ్చును

పై బహుమతులలో ఒకదానిని గెలుపొందడానికి మీకు 188 అవకాశాలున్నవి.

నేడే, హైదరాబాద్ పోలిటెక్నిక్ రాఫిల్ టిక్కెట్టు ఒకదానిని కొనండి.

టిక్కెట్లు అమ్మేవారికి లాభదాయకమైన కమిషను గాక మొత్తం రు. 15,000 విలువచేసే బహుమతులు కూడా ఇవ్వబడును.

టిక్కెట్లు స్థానిక ఏజంట్లవద్ద గాని, దిగువ చిరునామాలో గాని దొరుకును.

రాఫిల్ కమిటీ ఆఫీసు, స్టోన్ హౌస్,

సైఫాబాద్: హైదరాబాద్–4

ఏజంట్లు టిక్కెట్ పుస్తకాలను కమిటీ కార్యాలయం నుంచి గాని, ముఖ్య కేంద్రాలలో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, ఆంధ్రా బ్యాంక్ లిమిటెడ్ బ్రాంచీల నుంచి గాని, చిత్తూరులో కెనరా బ్యాంకింగ్ కార్పొరేషన్ నుంచి గాని పొందవచ్చును.

(Saba)

మీ గృహాలకుగాని, ఆఫీసులకుగాని బహు శ్రేష్ఠమైన

ఉక్కు ఫర్నిచరు

ఆల్విన్

కొత్త కొత్త డిజైన్లలో మీకు నచ్చిన టేబుల్సు, కుర్చీలు మొదలైనవి సరసమైన ధరలకు దొరుకును

హోల్సేల్ వివరాలకు:

హైద్రాబాద్ ఆల్విన్ మెటల్ వర్క్స్

లిమిటెడ్

సనత్‌నగర్, హైదరాబాద్-16.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పబ్లిక్ వర్క్స్ శాఖ చిట్ టెండరు నోటీసు

రిజిష్టరైన విడబ్ల్యు.డి. కంట్రాక్టర్ల వద్ద నుండియు, ప్రసిద్ధి వహించిన సంస్థలవద్ద నుండియు దిగువ పేర్కొన్న పనులకై సీలు వేయబడిన టెండర్లు కోరబడు తున్నవి:

పనిపేరు	కంట్రాక్టు మొత్తం సుమారు	అగ్రిమెంట్ పద్ధతి	చలానా రూపంలో మాత్రమే టెండరుతోపాటు పంపవలసిన బయానా ధనం
1. సికింద్రాబాదు మారేడిపల్లిలో ప్రభుత్వ పాలిటెక్నిక్ భవనము, వర్క్‌షాపు నిర్మాణం-బేస్ మెంటు లెవల్ వరకు మాత్రమే; ప్రధాన భవనము మరియు 3 బేస్ వర్క్‌షాప్	రూ.1,06,000	పూర్తి కంట్రాక్టు	రూ. 2,650

1. టెండర్లు 4-2-59 తేదీ సా. 3-30 గం, వరకు స్వీకరించ బడును.
2. 4-2-59 తేదీ సా. 4 గంటలకు దిగువ సంతకం చేసిన అధికారిచే టెండర్లు తెరువ బడును.
3. రేట్లు షెడ్య

సెల్లింగ్ ఏజంట్లు కావలెను

హాస్పిటల్ అధికారులు, ప్రభుత్వ సెంట్రల్ స్టోర్స్ పర్చేస్ శాఖలవారి మన్ననలను పొందిన అన్నిరకములైన ఆధునిక హాస్పిటల్ ఉపకరణాలను చురుకు సెల్లింగ్ ఏజంట్లుగా పనిచేయుటకుగాను ఆంధ్ర ప్రదేశ్‌లోని ప్రతి జిల్లాకి విడివిడిగా నమ్మకస్తులైన పలుకుబడి గల సెల్లింగు ఏజంట్లు కావలెను. పూర్తి వివరాలనిస్తూ, నమ్మకంతో మాకు దరఖాస్తును పంపండి.

యుటిలిటి మెటల్ వర్క్స్

బి-216, గన్ ఫౌండ్రీ, హైదరాబాద్-ఆం. ప్ర.

(A.A.)

జయప్రదమైన 6వ సంయుక్తవారం!

ప్రతి హిందూ కుటుంబం చూచి తీరాలని అనిపించుకుంటున్న

చిత్రరాజం.....

భాస్కర్ ప్రొడక్షన్స్ వారి

పార్వతీ కల్యాణం



(ప్రతిస్త్రీకి ఒక చక్కని సందేశాన్నందించే చిత్రం)

కృష్ణకుమారి, బాలయ్య, గుమ్మడి, రాగిణి, నాగయ్య, సంధ్య, రమణారెడ్డి

దర్శకుడు	సంగీతం	కెమెరా
భాస్కరరావు	ఘంటసాల	కమల్ ఘోష్

సాగర్ హైదరాబాద్ — రాజేశ్వర్ సికింద్రాబాద్

మార్కండేయ వరంగల్

— చమ్కియా రిలీజ్ —

(Trupix)

ప్రణాళికా తీర్మానంపై చర్చ

(1వ పేజీ తరువాయి)

సంతగా సాధించలేక పోవటంవల్ల దేశంలో సాధన సంపత్తి కొరత బడినది. అందువల్ల వ్యవసాయోత్పత్తి అధికం చేయటం అత్యవసరమైనది. రెండవ ప్రణాళికా కాలంలో మిగిలిన సంవత్సరాలలో మనం సాధించబోయే అభివృద్ధిపై మూడవ ప్రణాళిక ప్రధాన లక్ష్యాలు ఆధారపడి వుంటాయి. అందు బాటులో ఉన్న సాధన సంపత్తిని బట్టి మూడవ ప్రణాళిక పరిమితి నిర్ణయించాలని కొందరు భావించటం జరుగుతున్నది. తార్కికంగా ఈ భావన సమంజసమే అనిపిస్తున్నది. అంటే మనం బృహత్తర కార్యాలకు పూనుకొనరాదని అర్థం చేసుకొనరాదు. అభివృద్ధిని నిరాకరించటం ఆర్థిక వ్యవస్థకు ఆత్మహత్యా సదృశమేగాక దేశభవిష్యత్తుకు కూడా ప్రమాదకరం. ప్రణాళికా విజయానికి ప్రజలుకష్టించి పనిచేయాలనీ, ప్రజలు తమ బాధ్యతలను అవగాహనం చేసుకోవాలనీ ఆయన అన్నారు.

ప్రజాస్వామ్య, సోషలిస్టు వ్యవస్థ స్థాపనే ప్లానింగ్ లక్ష్యమని తీర్మానం స్పష్టంచేస్తున్నదని డాక్టర్ సంపూర్ణానంద్ తన ప్రసంగంలో అన్నారు. సోషలిస్టు వ్యవస్థ స్థాపించటమంటే ఆదాయ వ్యత్యాసాలనుతొలగించటమే పని, ఉత్పత్తి ప్రాతిపదికగా జీతభత్యాల నిర్ణయం జరగాలని తీర్మానంలో పేర్కొనబడినది. ఆదాయ వ్యత్యాసాలు చాలావరకుతగ్గిపోయేఅవకాశంవున్నది. ఆహార ధాన్యాల దిగుమతి వల్ల సంభవిస్తున్న సాధన సంపత్తి కొరతను తొలగించటం కూడా ఎంతో అవసరం. దేశంలో ప్రజల కొనుగోలు శక్తి నిస్సందేహంగా పెరిగినది. ఉత్పత్తిదార్లకు న్యాయమైన ప్రతిఫలం ముట్టగలదనే ఆశాభావం కలిగినది. తమ కొనుగోలు శక్తిని బట్టి న్యాయమని నిర్ణయించుకొన్న ధరకు ప్రజలు ఆహార ధాన్యాలను సంపాదించుకోవాలి. ప్రజాస్వామ్యం, సోషలిజం దేశ ధ్యేయాలుగా కాంగ్రెస్ నిర్ణయించినది. ప్రజాస్వామ్యాన్ని, సోషలిజాన్ని విడదీయటం అసాధ్యం. సోషలిజం ధ్యేయంగా ప్రజాస్వామ్య పంథాలో దేశంపురోగమించవలసి ఉన్నది. కాంగ్రెస్ ప్రభుత్వం ఘన విజయాలు సాధించటంలోనూ, కాంగ్రెస్ కార్యక్రమాల వల్ల కొందరికి ఇబ్బందులు కలిగి ఉండవచ్చు. హింసా రహితంగా ఫలితాల సాధనకు కాంగ్రెస్ ఎలా కృషి చేస్తున్నదీ ప్రజాస్వామ్య సోషలిజం కట్టు సుఖాలను కాంగ్రెస్ వాదులు ప్రజలకు వివరించవలసి ఉన్నది. స్వాతంత్ర్య సిద్ధికిపూర్వం ఉన్నటువంటి ఒక ఉత్సాహ పూరిత వాతావరణాన్ని సృష్టించి, ప్రజాస్వామ్య, సోషలిస్టు వ్యవస్థ స్థాపనకు ప్రజలు సిద్ధపడేటట్టు చేయాలని డాక్టర్ సంపూర్ణానంద్ అన్నారు.

ముసాయిదా తీర్మానానికి అనేక సవరణలు ప్రతిపాదించబడినవి.

సక్రమమైన ప్లానింగ్ లేకపోవటంవల్ల వ్యవసాయోత్పత్తి అధికం కాలేదని అర్థం వచ్చేటట్టు శ్రీయుతులు అబ్దుల్ ఘనీ, చౌదరి రణవీర్ సింగ్ గార్లు (పంజాబ్) తీర్మానానికి ఒక సవరణ ప్రతిపాదించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నంతకాలం విదేశాలు ఇచ్చే ఋణాలకు ఎట్టి భయం లేదని స్పష్టం చేయాలని రెండు సవరణలను ప్రతిపాదించిన డాక్టర్ నళినాక్ష సన్యాల్ (పశ్చిమ బెంగాల్) అన్నారు. ప్రైవేట్ రంగంలో లాభాలను పరిమితం చేయడం పెట్టుబడుల సమీకరణకు అవరోధం కారాదని కూడా ఆయన అన్నారు.

ప్రజలు ప్రణాళికా ప్రాముఖ్యాన్ని గ్రహించేటట్టు చేయటానికి కృషి చేసే నిమిత్తం మండల కాంగ్రెస్ సంఘాలను పటిష్టం చేయాలని శ్రీ మనోహన్ మిశ్రా (బీహార్) అన్నారు.

కాంగ్రెస్‌సంస్థ నిర్వహణ అంత సమర్థవంతంగా లేదనీ, ప్రముఖులందరూ ప్రభుత్వంలో ఉండటం వల్ల రెండవ తరగతి వ్యక్తులే పార్టీ నిర్వహణ భారం వహించడం జరుగుతున్నదనీ కూడా ఆయన అన్నారు.

తీర్మానాన్ని ప్రతిపాదించినవారే తగు సవరణలు చేయగలరన్న విశ్వాసంతో తాను ప్రత్యేకంగా సవరణలను ప్రతిపాదించటం లేదని శ్రీమతి సుచేతా కృపలానీ అన్నారు. ఆదాయ వ్యత్యాసాలను తొలగించాలని తీర్మానం స్పష్టం చేయాలని ఆమె కోరారు. నిరుద్యోగ నిర్మూలనరుగాను ఉత్పత్తి సాధనాలను వికేంద్రీకరణ చేసేటట్టు మహాత్మా గాంధీ రూపొందించిన కార్యక్రమాన్ని కాంగ్రెస్ అమలు జరపాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

శ్రీ కె.పి. త్రిపాఠి తీర్మానాన్ని సమర్థించారు.

ప్రణాళికను పెద్ద యెత్తున రూపొందించాలనిగాక సాధ్యాసాధ్యాలనుదృష్టిలో పెట్టుకొని క్రమబద్ధమైన ప్రణాళిక రూపొందించాలని శ్రీ బాబూబాయి పటేల్ సూచించారు.

తాపీగా అభివృద్ధి సాధించాలనే కొందరి వాదాన్ని శ్రీ భగత్ ఝా ఆజాద్ (బీహార్) విమర్శించారు.

భూ సమస్యలపై గరిష్ఠ పరిమితిని నిర్ణయించటంలో ప్రధాని శ్రీ నెహ్రూ వహించిన పట్టుదల, దేశంలో విద్యా సంస్కరణ విషయంలో కూడా ఉన్నట్లయితే బాగుండేదని శ్రీ కె. హనుమంతయ్య (మైసూర్) అన్నారు. దేశ ఆర్థికసంపదను పెంపొందించటానికి ఎన్నమతి దిగుమతుల వాణిజ్యాన్ని ప్రభుత్వం నిర్వహించాలని ఆయన సూచించారు.

వ్యవసాయ సంస్కరణలపై విషయ నిర్ణయ సభలో తీవ్రచర్చ

అభ్యంకర్‌నగర్, జనవరి 8

భూ సంస్కరణలకు, కమతాలకు గరిష్ట పరిమితులను నిర్ణయించటానికి సంబంధించిన తీర్మానంపై 64 వ కాంగ్రెస్ మహాసభ విషయ నిర్ణయ సభలో ఈ రోజు తీవ్రమైన చర్చ జరిగింది.

నిన్నటి అఖిల భారత కాంగ్రెస్ కమిటి ఇష్టాగోష్టి సమావేశంలో వ్యవసాయోత్పత్తి ఉపసంఘం సమర్పించిన నివేదికపైన జరిగిన చర్చ ఆధారంగా పై తీర్మానం తయారు చేయబడినది. ఆ తీర్మానాన్ని నేడుమధ్యాహ్నం సమావేశమైన కార్యావర్గం ఆమోదించింది.

పై తీర్మానాన్ని మద్రాస్ ఆర్థిక మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంగారు ప్రతిపాదించారు. గరిష్ట పరిమితులను నిర్ణయించటాన్ని ముగ్గురునలుగురుసభ్యులు వ్యతిరేకించారు. ఇందుకు సంబంధించిన ఒక సవరణను శ్రీ త్యాగి ప్రతిపాదించారు. కాని తీర్మానంలో ప్రతిపాదింపబడిన సంయుక్త సహకార వ్యవసాయాన్ని ఆయన బలపరచటం, పై సవరణకు విరుద్ధంగాఉన్నదని పంజాబ్ సభ్యుడు అబ్దుల్ గనిదార్ అనటంతో దాన్ని ఉపసంహరించుకున్నారు.

అవకాశం ఉన్నచోట్ల, రైతులు ఆమోదించిన పక్షంలో, సంయుక్త వ్యవసాయం ప్రవేశ పెట్టబడే ముందు, రైతులు కొందరు కలిసి వ్యవసాయం చేసుకునే పద్ధతి ప్రారంభింపబడ వచ్చునని తీర్మానంలో ఉన్నది. గ్రామాలలోని రైతులలో 2/3 వంతులు కోరినట్లయితే రైతులు కొందరు కలసి వ్యవసాయం సాగించి తీరాలని నిర్దిష్టంగా ఉండాలని శ్రీ త్యాగి కోరారు.

శ్రీ త్యాగికి సమాధానంగా ప్రధాని నెహ్రూ, రైతులు ఆమోదించినట్లయితే అనడంలో ప్రతి ఒక రైతు ఆమోదించాలని లేదని, అదీకాక శ్రీ త్యాగి సవరణ ఆమోదింపబడిన పక్షంలో సంయుక్త వ్యవసాయ పథకం ప్రవేశ పెట్టడం మరింత కష్టమౌతుందని అన్నారు. దాని మీద శ్రీ త్యాగి తన రెండవ ప్రతిపాదనను కూడా ఉప సంహరించుకున్నారు.

పంచాయతులు చాలవరకు రాజకీయపక్షాలే కాబట్టి, అదనంగా ఉన్న భూములు పంపిణీని వాటికిఅప్పగించటం భావ్యంకాదని కొందరు వాదించారు.

ఆహార ధాన్యాల బోనువ్యాపారాన్ని ప్రభుత్వాలు నిర్వహించే నిర్ణయానికి వచ్చేముందు క్రిందిస్థాయిలోఉన్న కాంగ్రెస్ కమిటీలతో సమాలోచనలు జరపకపోవటాన్ని మరొకసభ్యుడు విమర్శించారు. గరిష్టపరిణామాలను నిర్ణయించటం విషయంలోకూడా ఆయన ధోరణి అలాగేఉన్నది.

తీర్మానంమీద చర్చ రేపుకూడాసాగుతుంది.

గుర్తులు పెట్టి ఓటు చేసే పద్ధతి వచ్చే సామాన్య ఎన్నికలలో ప్రవేశపెట్టే అవకాశం

జయపూర్, జనవరి 7

బాలట్ కాగితం మీద గుర్తుపెట్టి ఓటుచేసే పద్ధతికి మొత్తం మీద అభ్యర్థులు, వివిధ రాజకీయ పక్షాల వారు సుముఖంగా ఉన్నారని నేడు ఇక్కడ వెల్లడయింది.

ఈ పద్ధతి వల్ల చెల్లని ఓట్లశాతం తగ్గిందని ఇప్పుడు ఇక్కడ జరుగుతున్న ప్రధాని ఎన్నికాధికారుల సభ అభిప్రాయపడింది.

ఎన్నికల కమిషన్ చేసిన సమావేశ పరచబడిన ఈ సభ నిన్న ఇక్కడ ప్రారంభమైంది. నాలుగు రోజులు జరుగుతుంది.

అన్ని రాష్ట్రాలలోనూ ఉప ఎన్నికలలో ఈ ఓటింగ్ పద్ధతిని ప్రవేశ పెట్టి చూచారు. ఫలితాలు ప్రోత్సాహకరంగా ఉన్నవని అంటున్నారు. ఈ కారణం చేత వచ్చే సామాన్య ఎన్నికలలో అభివృద్ధిలన ప్రాంతాలలో ఈ పద్ధతిని ప్రవేశపెట్టి, వెనుకబడి ఉన్న ప్రాంతాలలో ప్రస్తుత పద్ధతినే అవలంబించడం వాంఛనీయమా? అనే విషయం పరిశీలించబడింది.

మెదక్ జిల్లా బోర్డు సమావేశం
1959-60 బడ్జెట్ ఆమోదం

మెదక్, జనవరి 8

మెదక్ జిల్లా బోర్డు క్రిందటి వారం కలెక్టర్ శ్రీ ఎస్. ఎస్. సేట్ అధ్యక్షతన సమావేశమై 1959-60 సంవత్సరానికి బడ్జెట్‌ను ఆమోదించినది.

బడ్జెట్‌లో విశేషాలేమిటంటే రోడ్లకు 44,000 రూపాయలు, బావుల త్రవ్వకాలకు 46,000 రూపాయలు, ప్రాథమిక పాఠశాల భవనాలకు 53,000 రూపాయలు కేటాయించారు.

ఇంతేగాక, జిల్లా బోర్డు సిబ్బందికి నివాస గృహాలు నిర్మించటానికి 50,000 రూపాయలు కేటాయించబడినవి.

జిల్లాలో పంచాయితీ సమితుల పర్యాటనను గురించి చర్చించి, ఏయే గ్రామాలు ఏయే పంచాయితీ సమితుల క్రింద ఉండాలో నిర్ణయించారు. బోర్డు ఆమోదించిన ఒక సూచన ప్రకారం, 1959 ఏప్రిల్ 1వ తేదీ నాటికి మొత్తం 484 పంచాయితులు అధికార వికేంద్రీకరణ పథకం క్రిందకు వస్తాయి.

బెర్లిన్, జనవరి 7

పశ్చిమ బెర్లిన్ భవితవ్యం పై రష్యా చేసిన ప్రతిపాదనను తూర్పు జర్మనీ నేడు తన సమాధానాన్ని సోవియట్ రాయబారి ద్వారా పంపినది.

Printed and Published by Srimati Sita Yudhvir at 'Vir Milap Press' Mukarramjahi Road, Hyderabad, Editor: K. S. Subrahmanyam.

కార్పొరేషన్ బడ్జెట్

1వ పేజీ తరువాయి

అంతే కార్పొరేషన్ వారు ఇంటి పంపులకు పెంచాలని కోరటం జరిగిందని అన్నారు. ఆర్థికాభివృద్ధి పన్ను వల్ల సుమారు 22 లక్షల రూపాయల ఆదాయం వస్తుంది.

1958-59 లో వివిధ పనుల నిమిత్తం 14,90,250 రూపాయలు కేటాయించబడి ఉండెను. వచ్చే యేడు వీటికి 15,28,000 రూపాయలు కేటాయించబడినాయి. ఈ మొత్తంలో రోడ్లు, డ్రెయిన్‌లు, పాయిఖానాలు, ఆట స్థలాలు, పార్కులు, వీధి దీపాలు నిమిత్తం 10,28,000 రూపాయలు. మురికి పేట నిర్మూలనకు 2 లక్షల రూపాయలు, చిన్న మార్కెట్ల నిర్మాణానికి 2 లక్షల రూపాయలు, 50 శాతం వాటా పద్ధతిపై జరిగే పనులకు లక్ష రూపాయలు కేటాయించబడినవి.

కార్పొరేషన్ మంజూర్ చేసినట్టుగా నగర మాస్టర్ ప్లాన్ నిమిత్తం 1,17,785 రూపాయలు కేటాయించబడినది.

ఉద్యోగులకు అదనపు కరువు భత్యం, నగర భత్యం చెల్లించటానికి 3,82,498 రూపాయలు కేటాయించబడినవి.

తిరిగి వసూలు చేసుకునే పద్ధతిపై డ్రెయిన్‌ల నిర్మాణం కోసం ప్రజలకు సహాయం చేటానికై 1958-59 బడ్జెటులో కేటాయించిన మూడు లక్షల రూపాయలు ఖర్చు కానందున ఆ మొత్తం 1959-60 సంవత్సరపు బడ్జెటుకు కేటాయించబడింది.

ఇతర కేటాయింపులలో కార్పొరేషన్ సహాయనిధికి 10 వేలు, గ్రంథాలయాలగ్రాంట్లకు 5 వేలు, మునిసిపల్ రీడింగ్‌రూముకు 2 వేలు ఉన్నాయి. పౌరసౌకర్యాలను సక్రమంగా వినియోగించుకునేవిధానం ప్రజలకు తెలియపరచటానికి 5 వేల రూపాయలు కేటాయించబడినవి.

కార్పొరేషన్ యాజమాన్యంలో అధునాతనమైన ముద్రణాలయం ఒకటి స్థాపించాలన్న ప్రతిపాదన పరిశీలనలో ఉన్నది.

ఈబడ్జెటు అంచనాలను ఆమోదించి సహకరించాలని శ్రీ రామ్‌దేవ్ కార్పొరేటర్లనుకోరారు. కమిషనర్ మొదటిలోటు బడ్జెటును సిద్ధపరచారని ఆయన వెల్లడించారు. స్థాయీసంఘం ఆ బడ్జెటును మార్చివేసినదని ఆయనఅన్నారు.

ఈబడ్జెటు ప్రతిపాదనలపై కార్పొరేషన్ వచ్చే సమావేశంలో చర్చ జరుపుతుంది.

4వ దిగ్విజయ సంయుక్తవారం

సన్ ఆఫ్ సింధ్ బాద్

ప్రేమనాథ్, జబీన్, సిరి, [illegible]
కిల్లింగ్, జగదీష్, [illegible]
దర్శకత్వం: సోహన్‌లాల్ కపూర్ — [illegible]

చిత్ర సికిందరాబాద్ — కృష్ణ హైదరాబాద్ — విక్టర్ హౌస్ మల్కాజ్‌గిరి

ఆటల సమయాలు: 3-30, 6-30, 9-30

(TRUPIX) — శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్ —

2-వ దిగ్విజయ వారం!

గోల్డెన్ మూవీస్ సమర్పించు

టాక్సి 555

ప్రదీప్‌కుమార్, షకీలా, మహిపాల్, లలితాపవార్, సుందర్, మారుతి, అజ్రా (మదర్ ఇండియా ఫేమ్)

దర్శకత్వం	పాటలు	సంగీతం
లేఖ్‌రాజ్ భాక్రీ	ప్రేమ్‌ధవన్	సర్దార్ మలిక్

అశోక్ - హైదరాబాద్

ఆటల సమయాలు: 3-30, 6-30, 9-30

(Trupix) — విజయ రిలీజ్ —

4 వ దిగ్విజయ వారం

ప్లాజా PLAZA — సికిందరాబాద్ — సెసిల్ బి. డీమిల్లి సమర్పించు — ఫోన్: 6555

ది టెన్ కమాండ్‌మెంట్స్

"THE TEN COMMANDMENTS"

ఆటల సమయాలు: 5-00, 9-15

4వ వారంలో కూడా ఎడ్వాన్స్ బుకింగ్ గలదు.

ప్రవేశ రుసుములు: డ్రెస్ సర్కిల్ రూ. 3-50, స్టాల్స్ రూ. 3-00, మొదటి తరగతి రూ. 1-80, రెండవ తరగతి రూ. 0-90

గమనిక: ఈ చిత్రం ప్రత్యేకంగా ప్లాజాలోనే ప్రదర్శింప బడుతుంది.

విజయవంతమైన 4 వ సంయుక్తవారం!

పారిజాత్ పిక్చర్స్ వారి

ఫిర్ సుభహ్ హోగీ

తారాగణం: రాజ్‌కపూర్, మీనాకుమారి, రెహమాన్, ముబారక్, లీలాచిట్నీస్, జగదీష్ సేఠి, కమలేష్‌కుమార్, నానా పాల్సీకర్

నిర్మాత, దర్శకుడు: రమేష్ సైగల్ — సంగీతం: ఖయ్యాం

రాయల్ హైదరాబాద్ — లిబర్టీ హైదరాబాద్

ఆటల సమయాలు: 3-30, 6-30, 9-30

ఉన్నత తరగతులకు ఎడ్వాన్సు బుకింగ్ రాయల్ థియేటర్లలోను పగలు 10 నుంచి 1 గంట వరకు, తిరిగి ఆటల సమయాలలోను గలదు.

(TRUPIX) — శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్ —

14-1-1959 బుధవారం నాడు గొప్ప విడుదల!

ప్రభా పిక్చర్స్‌వారి

* హరిశ్చంద్ర *

నటీనటులు: సావిత్రి, చంద్రమోహన్, కన్నాంబ, కస్తూరి శివరావు, రేలంగి, నిరంజన్‌శర్మ, సూర్యకాంతం, ఇంద్రబన్సాల్ ఇత్యాదులు

దర్శకుడు: ఫణిభాయ్ దేశాయ్ — సంగీతం: సుశాంత్ బెనర్జీ

ప్రభాత్ హైదరాబాద్ — ??? సికిందరాబాద్

(TRUPIX) — జనరల్ ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్ —

సంక్రాంతికి ప్రత్యేక ఆకర్షణ

14-1-59న మధ్యాహ్నం 3-30 గంటకు బ్రహ్మాండమైన విడుదల!

వెండి తెరపై ఇంతవరకు కొనిగాడని హాస్యరస చిత్రం

కె. ఎస్. ఫిలిమ్స్ వారి

చల్తీకా నామ్ గాడి

నటీనటులు: అశోక్‌కుమార్, మధుబాల, కిశోర్‌కుమార్, వీణ, అనూప్‌కుమార్, కె. ఎన్. సింగ్, నజీర్, ఎస్. ఎన్. బెనర్జీ, హెలెన్, కుక్కూ, మోహన్ చోటి

దర్శకుడు	సంగీతం	పాటలు
సత్యదేవ్ దుబేజా	ఎస్. డి. బర్మన్	మజరూహ్

అశోక్ హైదరాబాద్ — మనోహర్ సికిందరాబాద్

(Trupix) — విజయ రిలీజ్ —

దయచేయండి

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనంలో
ముకరంజాహి రోడ్డు— హైద్రాబాదు

కుటీర పరిశ్రమల ప్రదర్శన భవనం

చేతి వృత్తులలో తయారైన
మేలైన
సరికొత్త
సామగ్రి

ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలు, వాణిజ్య శాఖచే ప్రకటించబడింది

నేడే చూడండి! — నేడే చూడండి!!

ఒకసారి చూశారంటే మళ్ళీ మళ్ళీ చూడాలనిపించే చిత్రం

అన్నపూర్ణా వారి

మాంగల్య బలం

సావిత్రి, నాగేశ్వరరావు, [illegible], సూర్యకాంతం, కన్నాంబ, జి. వరలక్ష్మి, రేలంగి, రంగారావు, రమణమూర్తి, కుటుంబరావు, డాక్టర్ శివరామకృష్ణయ్య, పంగర

నిర్మాత	దర్శకత్వం
డి. మధుసూధనరావు, బి. ఏ.	ఆదుర్తి సుబ్బారావు

ప్యాలెస్ హైదరాబాద్ — అజంతా సికిందరాబాద్ — రామా వరంగల్

ఆటల సమయాలు: 3-30, 6-00, 9-30

(TRUPIX) — నవయుగ రిలీజ్ —